ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాల వార్తలుగా..

22.5.2025
గురువారం Thursday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 331
పేజీలు : 16
Pages : 16
Published from : Karimnagar
Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789

# తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్





## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

### అగ్రనేత,పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతం

02



- ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా
- వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం
- గణపతి తరవాత బాధ్యతలో చేపట్టిన నంబాల
- కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి

## ‘మీ అద్భుత విజయాన్ని చూసి గర్విస్తున్నా

భద్రతా బలగాలను అభినందించిన ప్రధాని ఎక్స్ వేదికగా నంబాల హతంపై స్పందన



### ఇదొక చారిత్రాత్మక విజయం

భద్రత దళల తెగువకు అభినందనలు

హోంమంత్రి అమిత్ షా

02



# హైదరాబాద్‌లో భారీ వర్షం

## ఉరుములు,మెరుపులతో దంచికొట్టిన వాన

లోతట్టు ప్రాంతాలు జలమయం..ట్రాఫిక్‌కు అంతరాయం

తెలంగాణ జిల్లాల్లోనూ పలుచోట్ల భారీ వర్షం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్,

మిగతా 2 లో

# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

## పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం

- గతంలో పాకిస్తాన్‌కు ఇందిరాగాంధీ గట్టి గుణపాఠం
- చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు రాహుల్‌పై కిషన్‌రెడ్డి విమర్శలు
- కేంద్రానికి అండగా నిలబడాల్సిన టైంలో దుష్పటి కప్పుకుని పడుకున్నారు
- దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం
- రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



03



02

వేసవి సెలవులు కాదు..

## పాక్షిక పనిదినాలు

వేసవి సెలవులపై సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్ వెల్లడి



03

ఆపరేషన్ సిందూర్‌తో

## చైనాతో మరింత బంధం

పాక్, చైనా కారిడార్ విస్తరణకు పాక్ ఒప్పందం




02


## అమెరికాలో దారుణం

భారత సంతతి వ్యాపారి హత్య

తోటి భారతీయుడే హంతకుడు

# పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో

## దేశ రహస్యాలు పాక్‌కు చేరవేత



- ట్రావెల్ జో పేరుతో పర్యటనలు
- పాక్ హైకమిషన్ కార్యాలయంలో డానిష్‌తో సంబంధాలు
- జ్యోతి మల్హోత్రా విచారణలో విస్తుపోయే నిజలు

03



# కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు

- కేసీఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర
- ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం
- కేసీఆర్‌కు నోటీసులపై కేటీఆర్ విమర్శలు

**నల్లగొండ :** నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొం టామని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఇచ్చిన నోటీసులపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, కాంగ్రెస్, బిజెపి ఆడుతున్న

మిగతా 2 లో

# కావాలనే కాళేశ్వరం విచారణ జాప్యం

- ఇంకెంతకాలం విచారణ చేయిస్తారు
- నోటీసులు అందాక స్పందిస్తా.. విచారణకు హాజరవుతా
- మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ స్పష్టీకరణ



03

# నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ



02

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

2 గురువారం 22 మే 2025




# వేసవి సెలవులు కాదు.. పాక్షిక పనిదినాలు

## వేసవి సెలవులపై సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్ వెల్లడి

**న్యూఢిల్లీ,మే 21 :** సుప్రీంకోర్టు వేసవి సెలవులను 'పాక్షిక పనిదినాలుగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ బుధవారం నామకరణం చేశారు. మే 23 నుండి జులై వరకు వేసవి సెలవుల కారణంగా సుప్రీంకోర్టు మూసివేయబడుతుంది. అయితే ఈ సెలవులను పాక్షిక పనిదినాలుగా నామకరణం చేస్తున్నట్లు సిజెఐ ప్రకటించారు. కోర్టు సెలవుల మొదటి వారంలో మొదటి ఐదుగురు సీనియర్ జడ్జీలు విచారణ చేపడతారని అన్నారు. సెలవు నెలల్లో మొత్తం 21 బెంచ్‌లు విచారణ చేపడతాయని న్యాయవాదులకు తెలిపారు. అన్నారు. పర్యావరణ సంబంధిత అంశాలపై తన ధర్మాసనం దృష్టి సారిస్తుందని సిజెఐ పేర్కొన్నారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకు జడ్జీలు సిద్ధంగా ఉండాలని, సెలవు దినాల్లో అనవసర వాయిదాలు వేయవద్దని, ధర్మాసనానికి సహకరించాలని న్యాయవాదులను ఆయన కోరారు. 2024, ఆగస్ట్ నాటి సమాచారం ప్రకారం.. సుప్రీంకోర్టులో రికార్డు స్థాయిలో 82,887 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వెకేషన్ బెంచ్‌లంటే వేసవి, శీతాకాలపు సెలవుల్లో సిజెఐ నియమించే ప్రత్యేక బెంచ్‌లు. ఈ బెంచ్‌లు 'అత్యవసర అంశాలను' విచారించడానికి ముఖ్యంగా సెలవు దినాల్లో బెయిల్, హెబియస్ కార్పస్ మరియు ఇతర ప్రాథమిక హక్కుల సమస్యలకు సంబంధించిన పిటిషన్‌లను విచారించేందుకు ఏర్పాటు చేస్తారు. 2022లో, అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.వై. చంద్రచూడ్ శీతాకాల సెలవుల సమయంలో సుప్రీంకోర్టు సెలవుల బెంచ్‌లు అందుబాటులో ఉండవని అన్నారు. దీంతో కోర్టులను సెలవుల సమయంలో మూసివేయాలా వద్దా అనే చర్చ ప్రారంభమైంది.

# హైదరాబాద్‌లో భారీ వర్షం



మొదటి పేజీ తరువాయి

చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ ఉండగా వాతావరణం ఒక్కసారిగా మారి భారీ వర్షం పడింది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు రహదారులు జలమయమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా వర్షం పడింది. వర్షం ధాటికి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మ్యాన్‌హోళ్లు పొంగిపోర్లుతుండటంతో జీహెచ్‌ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తి, బయ్యారం, డోర్నకల్, మరిపెడ, నర్సంపేట, నర్సింహులపేటలో భారీ వర్షం కురుస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం మేఘావృతమైంది. భారీ వర్షం కురుస్తోండటంతో ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్, కోదాడ, నల్లబండగూడెం, హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. సూర్యాపేట జిల్లాలోని నల్లబండగూడెం సమీపంలో ఓ చెట్టు కింద మేకల మందపై పిడుగు పడటంతో 39 మేకలు మృతిచెందాయి. అయితే మరో ఐదు రోజులు భారీ వర్షసూచన ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గురువారం కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.



# తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

- మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
- అగ్రనేత,పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతం
- ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా
- వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం
- గణపతి తరవాత బాధ్యతలో చేపట్టిన నంబాల
- కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి



**బీజాపూర్, మే 21 :** ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు అభినందనలు తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

## ఎన్‌కౌంటర్‌లో 27మంది నక్సల్స్ మృతి

### ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సిఎం విజయ్‌శర్మ ప్రకటన

**బీజాపూర్,మే 21 :** నారాయణ్‌పూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27మంది మావోయిస్టులను భద్రతా దళాలు కాల్చిచంపాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం బీజాపూర్-నారాయణ్‌పూర్ సరిహద్దుల్లో ఉందని, కొంతమంది ఉన్నత స్థాయి కేడర్లు కూడా మరణించారని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సిఎం విజయ్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. మావోయిస్టుల సీనియర్ కేడర్ల ఉనికి గురించి నిఘావర్గాలు సమాచారం అందించాయని, నాలుగు జిల్లాల నుండి జిల్లా రిజర్వ్‌గార్డ్స్ ఆఫ్ పోలీస్ బృందాలు అభుజ్మద్ ప్రాంతంలో ఆపరేషన్ చేపట్టాయని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. పోలీస్ బృందాలపై మావోయిస్టులు ముందుగా కాల్పులు జరిపారని అన్నారు. ఎన్‌కౌంటర్ తర్వాత కూడా 50 గంటల పాటు గాలింపు కొనసాగిందని అన్నారు. ఇటీవల బీజాపూర్ కర్రెగుట్ట ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. 21 రోజుల పాటు కొనసాగిన ఈ ఆపరేషన్ మే 11న ముగిసిందని, ఈ ఆపరేషన్‌తో మావోయిస్టుల అగ్ర నేతలు రక్షిత ప్రాంతాల నుండి మరో ప్రాంతానికి వెళ్లినట్లు అధికారులు తెలిపారు.

## భద్రతా బలగాలను అభినందించిన ప్రధాని

### 'మీ అద్భుత విజయాన్ని చూసి గర్విస్తున్నా

### ఎక్స్ వేదికగా నంబాల హతంపై స్పందన



**న్యూఢిల్లీ,మే 21 :** ఛత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన ఎదురు కాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రధాని నరేంద్రమోదీ తాజాగా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా బలగాలను ప్రశంసించారు. 'మీ అద్భుత విజయాన్ని చూసి గర్విస్తున్నా. మావోయిజం ముప్పును నిర్మూలించి.. ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఎదురుకా ల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు ఎక్స్ వేదికగా అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని రాసుకొచ్చారు. మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కరేగుట్ట పర్వతాల్లో 24 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. వీరిలో 16 మంది మహిళలు ఉన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు



మొదటి పేజీ తరువాయి

నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలికొదిలి తమకు నోటీసులిస్తున్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన కమీషన్ల పాలనగా మారిందని ధ్వజమెత్తారు. కమీషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వానికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్లపై మాట్లాడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక దశకు చేరుకున్న సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌లు విచారణకు రావాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీచేసింది. ముగ్గురు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును కమిషన్ ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జస్టిస్ పిసి ఘోష్ ఈ నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతున్నా.. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ కమిషన్‌ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.



# అమెరికాలో దారుణం

## భారత సంతతి వ్యాపారి హత్య

## తోటి భారతీయుడే హంతకుడు

**టెక్సాస్,మే 21 :** ఆమెరికాలో మరో భారత సంతతికి చెందిన వ్యక్తిని హత్య గురయ్యారు. టెక్సాస్‌లోని ఆస్టిన్ ప్రాంతంలో మరో భారతీయుడు అతన్ని బస్సులో హత్య చేశాడు. హెల్త్-టెక్ స్టార్టప్ కంపెనీ సహ వ్యవస్థాపకుడిగా ఉన్న భారత సంతతికి ( చెందిన అక్షయ్ గుప్తా.. మే 14వ తేదీన ఓ బస్సులో ప్రయాణిస్తుండా.. వెనక కూర్చున్న మరో భారతీయుడు దీపక్ కండేల్ దాడి చేసి అతన్ని హతమార్చాడు. అధికారులు వెంటనే స్పందించి గుప్తాను ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే అతను ప్రాణాలు కోల్పోయాడు. ఎలాంటి గొడవ జరగకపోయినా.. జరగకపోయినా.. కండేల్ దాడి చేసినట్లు సిసిటివి దృశ్యాల ద్వారా బయటపడింది. వాటి ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసిన పోలీసులు అతనికపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, అక్షయ్ గుప్తా తన మామలా కనిపించడం వల్లే అతనిని కత్తితో పొడిచానని కండేల్ చెప్పడం గమనార్హం. పెన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేసిన అక్షయ్ ఇటీవల తన కొత్త ప్రాజెక్టు కోసం మైక్రోసాఫ్ సిఇవొ సత్యనాదెళ్లను కలిశారు. అక్షరు గుప్తా తన మామలా కనిపించడం వల్లే తాను అతనిని కత్తితో పొడిచానని నిందితుడు పోలీసులకు పేర్కొనడం గమనార్హం. అక్షరు పెన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
22 మే 2025


# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

**పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం**
**గతంలో పాకిస్తాన్‌కు**
**ఇందిరాగాంధీ గట్టి గుణపాఠం**
**చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు**
**రాహుల్‌పై కిషన్‌రెడ్డి విమర్శలు**
**కేంద్రానికి అండగా నిలబడాల్సిన**
**టైంలో దుష్పటి కప్పుకుని పడుకున్నారు**
**దేశ సమగ్రత విషయంలో**
**మేం రాజకీయాలు చేయం**
**రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో**
**సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,మే21 :** మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాశ్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్ధతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంణ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు. మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్య్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.



# కావాలనే కాళేశ్వరం విచారణ జాప్యం


**ఇంకెంతకాలం విచారణ చేయిస్తారు**
**నోటీసులు అందాక స్పందిస్తా..విచారణకు హాజరవుతా**
**మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,మే21 :** కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణను కాలయాపన చేస్తూ..కేసును నీరు గారుస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. ఇంకెంతకాలం విచారిస్తారని అన్నారు. ఇదంతా కావాలనే చేస్తున్నట్లుగా ఉందని అన్నారు. ఇక తనకు నోటీసులపై స్పందిస్తూ విచారణకు వందశాతం హాజరవుతానని రాజేందర్ స్పష్టం చేశారు. అయితే ఇంత వరకు ఎలాంటి నోటీసులు తనకు అందలేదని ఆయన తెలిపారు. అయితే తనకు నోటీసులు పంపిన విషయం మీడియా ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. తనకు నోటీసులు అందిన అనంతరం ఈ విషయాన్ని పార్టీలో చర్చించి.. అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా తాను ముందుకు వెళ్తానన్నారు. బుధవారం ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం నీది.. నువ్వు ఎలాంటి విచారణ అయినా చేయి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. గతంలో దేవరాయాంజాల్ భూముల విషయంలో కేసీఆర్ చేసిన తప్పే.. నేడు నువ్వు చేస్తున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ మండిపడ్డారు. నువ్వు మమల్ని బెదిరిస్తే భయపడమన్నారు. కేంద్రంలో తమ పార్టీనే అధికారంలో ఉందని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు. నీ చిట్టా అంతా తమ చేతిలో ఉందన్నారు. నీ దిక్కుమాలిన చిల్లర గాళ్ళతో మాట్లాడిస్తే తాను వెనక్కి పోనంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. అయితే ఈ బ్యారేజీలోని పలు పిల్లర్లు 2023లో కుంగాయి. ఈ అంశం నాటి ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాస్త్రంగా మలుచుకుంది. 2024లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే.. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో ఈ బ్యారేజీ నిర్మాణంపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇక ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. నంతరం ఈ అంశంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పీసీ ఘోష్ సారథ్యంలో విచారణ కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ విచారణలో భాగంగా పలువురు ఉన్నతాధికారులతోపాటు సిబ్బందిని సైతం ప్రశ్నించింది. అలాగే పలువురు స్వచ్ఛందంగా ఈ విచారణకు హాజరై.. పలు విషయాలను జస్టిస్ పీసీ ఘోష్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్‌తోపాటు ఆయన కేబినెట్‌లో మంత్రులుగా వ్యవహరించిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు కమిషన్ నోటీసులు జారీ చేసింది. జూన్ 5వ తేదీన కేసీఆర్, జూన్ 6వ తేదీన హరీశ్ రావు.. అలాగే జూన్ 9వ తేదీన ఈటల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ కేబినెట్‌లో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పని చేసిన సంగతి తెలిసిందే.

# పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో

**దేశ రహస్యాలు పాక్‌కు చేరవేత.. ట్రావెల్ జో పేరుతో పర్యటనలు**
**పాక్ హైకమిషన్ కార్యాలయంలో డానిష్‌తో సంబంధాలు**
**జ్యోతి మల్హోత్రా విచారణలో విస్తుపోయే నిజలు**

**న్యూఢిల్లీ,మే 21 :** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూ జ్యోతి కోరడం గమనార్హం.ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు అధికారులు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలు ఉన్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది.'అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి' అంటూ విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు. ఇటీవల అరెస్ట్ అయిన హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ఒప్పుకుందని, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ మాజీ అధికారి డానిష్‌తో తాను తరచుగా సంప్రదింపులు జరిపిందని ఆమె ఒప్పుకున్నారన్నారు. 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానల్ ఉన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్తాన్ వెళ్లడానికి వీసా పొందడానికి ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌కు వెళ్లినట్లు తెలిపింది. అక్కడ అహ్సన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడిందని, తన మొబైల్ నంబర్ తీసుకొని తరచుగా అతనితో మాట్లాడేదానినని, రెండుసార్లు పాకిస్థాన్‌కు కూడా వెళ్లానని తెలిపింది. అక్కడ డానిష్ తనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశాడని, అంతేకాకుండా తన ప్రయాణానికి కూడా ఏర్పాట్లు చేశాడని విచారణలో చెప్పింది. డానిష్ ద్వారా పరిచయమైన అలీ హసన్ అనే వ్యక్తి తనకు పాకిస్థాన్ నిఘా అధికారులుగా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే ఇద్దరు వ్యక్తులను పరిచయం చేశాడని తెలిపింది. షకీర్ మొబైల్ నంబర్‌ను తన మొబైల్‌లో 'జాట్ రాధావన్' అనే పేరుతో సేవ్ చేసుకున్నానని.. అందువల్ల తనను ఎవరూ అనుమానించలేదని తెలిపింది. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తాను వాట్సాప్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లతో టచ్‌లోనే ఉన్నానని.. ఈ క్రమంలోనే దేశానికి సంబంధించిన సమాచారాన్ని వారికి షేర్ చేసేదానినని జ్యోతి మల్హోత్ర ఒప్పుకుంది. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌లో డానిష్‌ను తాను చాలాసార్లు కలిసినట్లు తెలిపింది. త్రివిధ దళాల వివరాలను పాకిస్థాన్ నిఘా సంస్థకు చెందిన కార్యకర్తలతో, ముఖ్యంగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌గా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే వ్యకుతలతో అత్యంత సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అధికారుల విచారణలో అంగీకరించింది. ఎవరికి అనుమానం రాకుండా స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వేరే ఐడిలను ఇందుకు ఉపయోగించింది. అట్టారి, రాజస్థాన్ సరిహద్దుల్లో దళాల మోహరింపునకు సంబంధించిన రహస్య వివరాలను షకీర్‌తో షేర్ చేసినట్లు విచారణలో తాను చేసిన తప్పులను ఒప్పుకుంది.



# బలూచీలో పెట్రేగిన ఉగ్రవాదులు

**స్కూలు బస్సు లక్ష్యంగా పేలుళ్లు**
**నలుగురు చిన్నారుల మృత్యువాత**

**న్యూఢిల్లీ,మే 21 :** ఉగ్రవాదులు మరోసారి అమాయక ప్రజలపై దాడులకు పాల్పడ్డారు. పాకిస్థాన్ లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఒక స్కూల్ బస్సును లక్ష్యంగా చేసుకుని బాంబు దాడి చేశారు. ఈ ఘటనలో నలుగురు పిల్లలు అక్కడికక్కడే మరణించగా, మరో 38 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ పేలుడును అక్కడి హోంమంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా ఖండించారు. మరోవైపు అధికారులు ఈ దాడి ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం ప్రకారం, స్కూల్ బస్సు పిల్లలను తీసుకెళు న్నప్పుడు ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన వెంటనే సహాయ, రక్షణ చర్యలు ప్రారంభ మయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన పిల్లలను క్వెట్టా, కరాచీలోని పెద్ద ఆసుపత్రులకు తరలించారు. పాకిస్థాన్ హోం మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ పిల్లలను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్ట బోమన్నారు. దేశంలో భయాన్ని, అస్థిరతను వ్యాప్తి చేయడమే వారి దాడి ఉద్దేశమని, అయితే ప్రభుత్వం, భద్రతా దళాలు వీటిని విజయవంతం చేయనివ్వవని వెల్లడించారు. బలూచిస్తాన్ చాలా కాలంగా పాకిస్థాన్?కు అత్యంత సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంగా ఉంది. ఇక్కడి వేర్పాటువాద శక్తులు పాకిస్థాన్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశాన్ని కోరుతున్నాయి. ఈ క్రమంలో అనేకసార్లు పాకిస్థాన్ సైన్యాన్ని, పలువురని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతంలో ఉగ్రవాద ఘటనల సంఖ్య భారీగా పెరగడం విశేషం. ఈ క్రమంలోనే బలూచిస్తాన్‌లో జరిగిన ఈ ఆత్మాహుతి దాడి పాకిస్థాన్ అంతర్గత భద్రతపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. గత కొద్ది సంవత్సరాలుగా ఈ ప్రాంతం బలోచ్ వేర్పాటువాదులకదలికలతో దద్దరిల్లిపోతోంది. ముఖ్యంగా బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పేరుతో విప్లవకారులు పదే పదే పేలుళ్లు, కాల్పుల ద్వారా ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం కిల్లా అబ్దుల్లా నగరంలోని మార్కెట్ వద్ద కార్ బాంబ్ పేలుడులో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇది ఒక్కటే కాదు, మార్చిలో జరిగిన ఘోర ఘటనలో, ఓ రైలు పై దాడి చేసి 33 మందిని, ప్రధానంగా సైనికులను హతమార్చింది.

# ఆపరేషన్ సిందూర్‌తో చైనాతో మరింత బంధం

**పాక్, చైనా కారిడార్ విస్తరణకు పాక్ ఒప్పందం**



**న్యూఢిల్లీ,మే 21 :** భారతదేశంతో ఉద్రిక్తత మధ్య, పాకిస్థాన్ చైనాతో కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిని పాకిస్థాన్ తన విజయాలలో ఒకటిగా భావిస్తోంది. వాణిజ్యం, వ్యవసాయం, పరిశ్రమలు సహా అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచుకోవడానికి పాకిస్థాన్ అంగీకరించింది. పాకిస్థాన్ మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. మంగళవారం చైనాలో వాంగ్ యితో పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ సమావేశం తర్వాత చైనాతో వాణిజ్య ఒప్పందం ప్రకటించారు. చైనాతో జరిగిన సమావేశంలో ఆర్థిక ఒప్పందాన్ని బలోపేతం చేయడమే కాకుండా, చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ఆఫ్ఘనిస్తాన్‌కు విస్తరించాలని కూడా నిర్ణయించినట్లు పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. దీనితో పాటు, రెండు దేశాలు స్థిరత్వం, శాంతిని కాపాడుకోవడంపై కూడా చర్చించాయని వెల్లడించింది. వాణిజ్యం, పెట్టుబడి, వ్యవసాయం, పారిశ్రామికీకరణ, ఇతర రంగాలలో సహకారాన్ని పెంచుకోవడానికి చైనా, పాకిస్థాన్ అంగీకరించాయని పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ భేటీలో సిపెక్ విస్తరణపై నిర్ణయం తీసుకున్నట్లు పాక్ విదేశాంగశాఖ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ మంత్రి చేపట్టిన తొలి చైనా యాత్ర ఇదే. 'పాకిస్థాన్, చైనా, అఎ÷-గానిస్థాన్‌లు ప్రాంతీయ శాంతి, సుస్థిరత అభివృద్ధికి కట్టుబడి ఉంటాయి. దౌత్య సంబంధాలు కొనసాగించడం, కమ్యూనికేషన్లను బలోపేతం చేసుకోవడం, అభివృద్ధి వంటివే కీలకమైనవి. చైనా-పాక్ ఆర్థిక నడవాను అఎ÷-గానిస్థాన్ వరకు పొడిగించేందుకు అంగీకరించారు' అని దార్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాగా.. చైనా నుంచి పాక్ బలూచిస్థాన్ లోని గ్వదర్ వరకు సాగే సిపెక్ చాలా కీలకమైందని చెబుతున్నారు. చైనా నౌకలు పర్షియన్ సింధు శాఖ ద్వారా పయనిస్తూ ఎగుమతి, దిగుమతులు నిర్వహిస్తాయి. ఆ సింధు శాఖ మార్గాన్ని కాపాడుకోవడానికి సిపెక్‌లో భాగంగా గ్వదర్ రేవు నిర్మిస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే చైనా నౌకలు మలక్కా జలసంధిపై ఆధారపడటం తగ్గిపోతుందని చెబుతున్నారు. అయితే దీనిని భారత్ పూర్తిగా వ్యతిరేకించింది.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# పాలమూరు-రంగారెడ్డిలపై సిబిఐ విచారణ

## నాగం కేసును కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ,మే21 :** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోలేమని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్ బివి.నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. నాగం తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో పెద్ద మోసం జరిగిందని, ప్రభుత్వ ఖజానాకు 2వేల 426 కోట్ల రూపాయల నష్టం జరిగిందని వాదించారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రకారం 65 శాతం పంపులు, మోటార్ల కోసం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులు చేయాలని, 35 శాతం సివిల్ వర్క్‌కు, మేఘాకు చెల్లింపులు చేయాలని ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కానీ.. అంతర్గత ఒప్పందం ప్రకారం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులను 65 శాతం నుంచి 20 శాతానికి తగ్గించారని, మేఘాకు 80 శాతం చెల్లింపులు జరిగాయని.. 65:35 నుంచి 20:80కు ఎలా మారిందని ప్రశాంత్ భూషణ్ పాయింట్ లేవనెత్తారు. ఇందులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని సుప్రీంలో వాదనలు వినిపించారు. 'మేఘా' తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదించారు. తెలంగాణ హైకోర్టులో దీనికి సంబంధించిన 5 పిటిషన్లు కొట్టివేశారని, ఇందులో ఎలాంటి ఫ్రాడ్ జరగలేదని కోర్టు స్పష్టం చేసిందని సుప్రీం కోర్టుకు చెప్పారు. సీవీసీ కూడా ఇందులో ఏమి లేదని తేల్చిందని, ఎస్టిమేషన్ పెంచడాన్ని తప్పు పడుతున్నారని రోహిత్గీ వాదించారు. బీహెచ్‌ఈఎల్? కూడా ఇందులో ఫిర్యాదు చేయలేదని, ఏదో ఒక డాక్యుమెంట్ తెచ్చి కేసులు వేస్తున్నారని సుప్రీం కోర్టులో వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.

# నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ

## సోనియా, రాహుల్ 142 కోట్లు లబ్ది పొందారు

### ప్రత్యేక కోర్టులో ఇడి సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ,మే 21 :** నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు లబ్ది పొందారని పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. ఈ నేరంలో వారు రూ.142 కోట్లు లబ్ది పొందారని ఆరోపించింది. నేరపూరిత ఆర్జనతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, తర్వాత కూడా వారు అదే పంథాను కొనసాగించారని పేర్కొంది. బుధవారం దిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ ఈ వాదనను వినిపించింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులోభాగంగా నోటీసులు జారీ చేసింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారు ఖాళీ చేయాలని పేర్కొంది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని తెలిపింది. అక్రమ చెలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ చేస్తున్నామని తెలిపింది. ఆస్తులు ఉన్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతకు షాక్

## గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు



**హైదరాబాద్,మే 21 :** తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని.. పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదవులు కట్టబెడు తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు. క్రమంలో అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

# హయత్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ఆగివున్న డిసిఎంను ఢీకొన్న కారు


### ప్రమాదంలో ముగ్గురు వ్యక్తుల దుర్మరణం

**రంగారెడ్డి,మే 21 :** హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారుజామున ఆగి ఉన్న డీసీఎంను కారు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను గడ్డ పార సహాయంతో పోలీసులు బయటకు తీశారు. మృతులు చంద్రసేనా రెడ్డి, త్రినాథ్ రెడ్డి, వర్షిత్ రెడ్డిగా గుర్తించారు. వీరంతా కుంట్లూరు గ్రామానికి చెందిన వారని పోలీసులు వెల్లడించారు. మరోవైపు మృతుల బంధువులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి సైతం విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాదంతో కుంట్లూరులో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన అలిమేటి పవన్ కల్యాణ్ రెడ్డిని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ఎగ్జిబిటర్లతో కుదరని సయోధ్య

## థియేటర్ల మూసివేతకే మొగ్గు

**హైదరాబాద్,మే 21 :** ఆంధ్ర- తెలంగాణ ఎగ్జిబిటర్లు ఆందోళన ఉధృతం అవుతుంది. రెంటల్ బేసిస్‌లో షోలు ప్రదర్శించలేమని, పర్సంటేజ్ విధానంలో అయితేనే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో సినిమాలు నడిపిస్తామని ఎగ్జిబిటర్లు తేల్చి చెప్పడంతో చర్చలు జరుగుతున్నాయి. నిర్మాతలకు, ఎగ్జిబిటర్లకి మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో బుధవారం ఫిలిం ఛాంబర్ పెద్దలతో ఎగ్జిబిటర్లు జరిపిన భేటీ ముగిసింది. ఈ భేటీలో నిర్మాతలు-ఎగ్జిబిటర్లు మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని సమాచారం. థియేటర్లలో సింగిల్ స్క్రీన్?ల వల్ల వచ్చే నష్టాలను చెప్పుకొచ్చారు ఎగ్జిబిటర్లు. నిర్మాతలతో మాట్లాడి లాభాల్లో వాటా ఇప్పించాలని ఫిలిం ఛాంబర్ పెద్దలను విన్నవించుకుంటున్నారు. నేడు సినీ నిర్మాతలు దిల్ రాజు, సురేష్ బాబు, నాగ వంశీ, రవి తదితరులతో ఫిల్మ్ ఛాంబర్ భేటీ అయింది. మే24 లోపు పూర్తిస్థాయిలో నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య భేటీ ఉండనుందని ఫిలిం ఛాంబర్ నిర్ణయించింది. అయితే, ఈ మీటింగ్‌లో ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నట్టే ఫస్ట్ వీక్ లాభాల్లో వాటాని కేటాయిస్తారా? లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరి ఎగ్జిబిటర్ల డిమాండ్?ను నిర్మాతలు ఏ విధంగా స్వాగతిస్తారనే ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం థియేటర్ల బంద్ ఎంత వరకు కరెక్ట్ అనే వాదన మరో పక్క వినిపిస్తోంది. జూన్ 1 నుంచి సినిమా థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయించారు. అద్దె విధానంలో సినిమాలను ప్రదర్శించలేమని, మల్టీప్లెక్స్?లకు చెల్లించినట్లు పర్సంటేజ్ రూపంలో చెల్లిస్తేనే సినిమాలను ప్రదర్శిస్తామని నిర్మాతలకు లేఖ రాయాలని ఎగ్జిబిటర్ల తీర్మానించిన విషయం తెలిసిందే.



# బలూచీ పేలలుడులో భారత్ హస్తం

## పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన ఇండియా



**న్యూఢిల్లీ,మే 21 :** బలోచిస్థాన్‌లో పాఠశాల బస్సు లక్ష్యంగా జరిగిన ఆత్మాహుతి దాడిలో పలువురు చిన్నారులు మృతి చెందారు. అయితే ఈ విషయంలో భారత్ ప్రమేయం ఉందంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత్ తోసిపుచ్చింది. సొంత వైఫల్యాల నుంచి ప్రపంచ దృష్టిని మరల్చే ప్రయత్నంలో భాగంగా ఈ ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టింది. అంతేకాకుండా స్థానిక సమస్యలకూ భారత్‌ను నిందించడం దాయాది దేశానికి అలవాటుగా మారిందని మండిపడింది.'ఖుజ్దార్‌లో చోటుచేసుకున్న దాడిలో భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నాం. అటువంటి ఘటనల్లో మరణించిన వారికి భారత్ సంతాపం తెలిపింది. అయినప్పటికీ.. సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం తోపాటు ఉగ్రవాదానికి అంతర్జాతీయ కేంద్రంగా పేరుగాంచిన వారు, ప్రపంచ దృష్టి మరల్చేందుకు ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారు. వారి అంతర్గతంగా ఉన్న అన్ని సమస్యలకు భారత్‌ను నిందించడం పాక్‌కు పరిపాటిగా మారింది' అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచాన్ని మోసగించేందుకు పాక్ చేస్తున్న ఈ తరహా ప్రయత్నాలు విఫలం అవుతున్నాయని అన్నారు. బలోచిస్థాన్‌లోని ఖుజ్దార్ ప్రావిన్స్‌లో ఓ పాఠశాల బస్సును లక్ష్యంగా చేసుకొని ఆత్మాహుతి దాడి జరిగింది. ఆ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. 38 మంది తీవ్రంగా గాయపడ్డారు. అక్కడి వేర్పాటువాద గ్రూపులు ఈ దాడికి పాల్పడివుండవచ్చని అనుమానిస్తున్నారు.

# లుఫ్తాన్సా విమానానికి తప్పిన ప్రమాదం

**హైదరాబాద్,మే 21 :** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో లుఫ్తాన్సా విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. బుధవారం ఉదయం ఫ్రాంక్‌ఫర్డ్ బయలుదేరిన విమానం రన్ వే మీదకు వెళ్లిన వెంటనే ముందు టైరులో సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని పైలట్ వెంటనే గుర్తించారు. దీంతో ఈ విషయాన్ని ఎయిర్ పోర్ట్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం వారి సూచన మేరకు విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోకి మళ్లించారు. ఈ సమయంలో విమానంలో 190 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానం టైర్‌ను ఎయిర్ పోర్టులోని సాంకేతిక సిబ్బంది పరిశీలిస్తున్నారు. మరోవైపు కొన్ని గంటల ఆలస్యంగా ఈ విమానం బయలుదేరుతోందని ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు.

# సూట్‌కేసులో మహిళ మృతదేహం



**బెంగళూరు,మే 21 :** బెంగళూరు నగర శివార్లలో బుధవారం ఉదయం అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. నగర శివార్లలోని చందాపుర ప్రాంతంలోని రైల్వే ట్రాక్ సమీపంలో ఓ సూట్‌కేస్ అనుమానాస్పదంగా పడి ఉంది. ఆ సూట్‌కేస్‌లో ఓ మహిళ మృతదేహం ఉండడంతో అందరూ నివ్వెరపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.బెంగళూరు నగర శివార్లలోని అనేకల్ తాలూకా పరిధిలోని చందాపుర రైల్వే బ్రిడ్జ్ సమీపంలో బుధవారం ఉదయం ఓ సూట్‌కేసును స్థానికులు గుర్తించారు. రైల్వే ట్రాక్ పక్కన పడి ఉన్న ఆ సూట్‌కేస్ కాస్తా అనుమానాస్పదంగా ఉండడంతో వెంటనే స్థానిక సూర్యానగర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. సూట్‌కేసును తెరిచి చూడగా, అందులో ఓ మహిళ మృతదేహం ఉండటంతో వారు నివ్వెరపోయారు.

# పాక్ హైకమిషన్ కార్యాలయంలో మరో అధికారిపై వేటు

## దేశం విడిచి వెళ్లాలని విదేశాంగ శాఖ ఆదేశం




**న్యూఢిల్లీ,మే21 :** గూఢచర్యానికి పాల్పడుతున్నారనే అభియోగంపై ఇటీవల దిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ కార్యాలయానికి చెందిన ఓ అధికారిని కేంద్రం బహిష్కరించింది. తాజాగా మరో అధికారపైనా వేటేసింది. మరో అధికారి తీరుపైనా భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన్ను దేశం నుంచి బహిష్కరించిన కేంద్రం.. 24గంటల్లోగా భారత్‌ను వీడి వెళ్లాలని ఆదేశించింది. సదరు అధికారి తన హోదాకు తగినట్లుగా నడుచుకోనందువల్ల ఈ తరహా చర్యలు తీసుకున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఎనిమిది రోజుల వ్యవధిలో పాక్ హైకమిషన్‌లోని అధికారి బహిష్కరణకు గురికావడం ఇది రెండోసారి. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్(క్షూ।సజీబితినీని ÷ూతినిటనీనీస) పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సైనికపరమైన ఉద్రిక్తతలు తలెత్తి, సద్దుమణిగిన నేపథ్యంలో తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయితే, సదరు అధికారిపై అభియోగాలు ఎలాంటివనేది మాత్రం విదేశీ వ్యవహారాల శాఖ నిర్దిష్టంగా పేర్కొనలేదు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
22 మే 2025


# ప్రచారం కోసం ఇంతగా దిగజారాలా

**అశోక వర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్‌కు చివాట్లు**

**బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు**

**న్యూఢిల్లీ,మే 21 :** హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో ఆయన పెట్టిన పోస్టును ఉద్దేశిస్తూ న్యాయస్థానం మందలించింది. పబ్లిసిటీ పొందేందుకు ఇలాంటి చర్యలు ఎందుకంటూ ప్రశ్నించింది. తనకు బెయిల్ మంజూరుచేసి విచారణ నిలిపివేయాలని ఇటీవల అలీఖాన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటేశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈసందర్భంగా అలీఖాన్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. తన క్లయింట్ ఆ పోస్టులో నేరపూరిత ఉద్దేశంతో చేసిన వ్యాఖ్యలు ఏమున్నాయ్ అని వాదించారు. ఆయన వాదనపై స్పందిస్తూ జస్టిస్ కాంత్



మాట్లాడారు. 'అసలు ఏం జరుగుతోందో మీరు తెలుసుకోండి. భావ వ్యక్తీకరణ చేసే హక్కు ఉంటుంది. కానీ, ఆ విషయం గురించి మాట్లాడే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి అందరూ హక్కుల గురించి మాట్లాడుతున్నారు. కానీ, బాధ్యతల గురించి ప్రస్తావించడం లేదు. భావ వ్యక్తీకరణ చేసే హక్కు కచ్చితంగా ఉంటుంది. కానీ, వీటన్నింటి గురించి మాట్లాడే సమయం ఇదేనా..? కొందరు రాక్షసులు వచ్చి భారత్‌పై దాడి చేశారు. ఇప్పుడు మనమంతా ఐక్యంగా ఉండాలి. ఇలాంటి సమయంలో పబ్లిసిటీ పొందేందుకు ప్రయత్నాలు ఎందుకని మందలించారు. కాగా.. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారన్న కారణంతో హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌ను ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. రాజనీతి శాస్త్ర విభాగంలో అలీఖాన్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి మీడియా సమావేశాల్లో వివరించిన కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లను ఆయన తప్పు పట్టారు. 'ప్రభుత్వం తరఫున మాట్లాడుతున్న వారు క్షేత్రస్థాయిలో జరిగిన వాస్తవాలను మాత్రమే వివరించాలి. లేకపోతే అది వంచనే అవుతుంది' అని పోస్టు పెట్టారు.

## విడాకులు కోరిన జయం రవి

**అయితే నెలకు 40 లక్షలు భరణిం ఇప్పించలన్న ఆర్తి**

**కేసు విచారణ జూన్ 12కు వాయిదా వేసిన కోర్టు**

**చెన్నై,మే21 :** తమ విడాకుల కేసుకు సంబంధించి జయం రవి, ఆర్తి చెన్నైలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కోర్టుకు హాజరయ్యారు. కేసును విచారించిన న్యాయస్థానం రాజీ కోసం కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించింది. అయితే, ఆర్తితో వైవాహిక బంధాన్ని కొనసాగించలేనని జయం రవి చెప్పినట్టు సమాచారం. విడాకులు మంజూరు చేయాలని అతడి లీగల్ టీమ్ న్యాయస్థానాన్ని కోరినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే.. విడాకులు కోరుతున్న తన భర్త జయం రవి నుంచి నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించాలని కోరుతూ ఆర్తి పిటిషన్ దాఖలు చేశారు. న్యాయస్థానం తదుపరి విచారణను జూన్ 12కి వాయిదా వేసింది. భార్య నుంచి తాను విడాకులు తీసుకుంటున్నట్టు జయం రవి గతేడాది ప్రకటించిన సంగతి తెలిసిందే. తనను సంప్రదించకుండానే రవి విడాకుల విషయం బయటపెట్టారంటూ ఆర్తి ఆరోపించారు. గాయని కెనీషాతో రవి స్నేహపూర్వంగా ఉంటున్నారని, అందుకే భార్యకు విడాకులు ఇస్తున్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం జరిగిన ఓ వేడుకకు రవి, కెనీషా కలిసి వెళ్లడం చర్చనీయాంశమైంది. అదే సమయంలో.. 18 ఏళ్లపాటు తోడుగా ఉన్న వ్యక్తి ప్రస్తుతం బాధ్యత మరిచారంటూ సోషల్ మీడియా వేదికగా ఆర్తి సుదీర్ఘ పోస్టు పెట్టారు. పిల్లల కోసమే తన పోరాటమని తెలిపారు. దానిపై స్పందిస్తూ రవి ఓ నోట్ విడుదల చేశారు. ఆర్తి తనను నైతికంగా, ఆర్థికంగా నియంత్రిస్తుందన్నారు. రవి వ్యాఖ్యలపై రియాక్ట్ అయిన ఆర్తి మంగళవారం మరో పోస్టు పెట్టారు. తాము వేర్వేరుగా ఉండడానికి మూడే వ్యక్తే కారణమన్నారు. తన వద్ద తగిన ఆధారాలున్నాయని తెలిపారు. ఇకపై తానేం మాట్లాడనని, న్యాయస్థానంపై నమ్మకం ఉందని ఆమె పేర్కొన్నారు.



## జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలి

**పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం**

న్యూఢిల్లీ,మే21 : అక్రమ నోట్ల కట్టలు వెలుగుచూసిన కేసులో హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం తోసిపుచ్చింది. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ దాఖలుకు నిరాకరించింది. జస్టిస్ వర్మ ప్రతిస్పందనతో పాటు మాజీ సిజెఐ రాష్ట్రపతి, ప్రధానులకు రాసిన లేఖలు, అంతర్గత విచారణ కమిటీ నివేదిక, మే 8న సుప్రీంకోర్టు విడుదల చేసిన పత్రికా ప్రకటనను పరిశీలించినట్లు జస్టిస్ అభయ్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. మాండమస్ రిట్ కోరే ముందు, పిటిషనర్ తగిన అధికారుల ముందు ప్రాతినిథ్యం దాఖలు చేయడం ద్వారా తమ ఫిర్యాదును పరిష్కరించుకోవాలని ధర్మాసనం పేర్కొంది. ఈ రిట్ పిటిషన్‌ను స్వీకరించేందుకు తాము నిరాకరిస్తున్నామని, ఈ దశలో ఇతర విజ్ఞప్తులను పరిశీలించాల్సిన అవసరం లేదని ధర్మాసనం తెలిపింది. జస్టిస్ వర్మపై అంతర్గత విచారణ కమిటీ అభియోగం మోపిన తర్వాత మాజీ సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆయనను రాజీనామా చేయాల్సిందిగా ఆదేశించారు. అయితే రాజీనామా చేసేందుకు జస్టిస్ వర్మ నిరాకరించారు. దీంతో జస్టిస్ సంజీవ్ ఖన్నా రాష్ట్రపతి, ప్రధాని మోడీలకు లేఖ రాసిన సంగతి తెలిసిందే. జస్టిస్ వర్మపైప వచ్చిన ఆరోపణలు వాస్తవమని అంతర్గత కమిటీ తేల్చిందని, వెంటనే క్రిమినల్ చర్యలు చేపట్టాలంటూ న్యాయవాది మాథ్యూస్ నెడుంపారా, మరో ముగ్గురు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతర్గత విచారణతో న్యాయపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చని, అయితే చట్టాల ప్రకారం.. క్రిమినల్ దర్యాప్తుకు ప్రత్యామ్నాయం కాదని పిటిషన్‌లో వారు లేవనెత్తారు. అంతర్గత విచారణను సవాలు చేస్తూ, అధికారిక పోలీస్ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చిలో ఈ పిటిషనర్లే సుప్రీంకోర్టును ఆశ్రయించారు.



# నెలాఖరులోగా రుతుపవనాల రాక

**భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కావాలి**

**జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం**



**హైదరాబాద్,మే21 :** ప్రస్తుత వర్షాకాల సీజన్ లో ఈ నెలాఖరులోగా రుతుపవనాలు ప్రవేశిస్తున్నా యని, దీనితో రాష్ట్రంలోని పలు జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున, ఏవిధమైన విపత్తులు జరుగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణ రాష్ట్రంలో మే మాసాంతం వరకే రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో జిల్లాలకు ముందస్తు చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తగు మార్గదర్శకాలను విడుదల చేశారు. గత 2024 ఆగస్టు మాసంలో వచ్చిన భారీ వర్షాలతో సకాలంలో ఎన్డీఆర్ఎఫ్ దళాలు చేరుకోక పోవడంతో జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని, ముందస్తుగానే ఈసారి 12 స్టేట్ డిసాస్టర్ రిలీఫ్ ఫోర్స్ లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ఒక్కో టీమ్ లో తెలంగాణా స్పెషల్ పోలీస్ కు చెందిన 100 సుశిక్షితులైన పోలీసులు ఉంటారని, ఈ బృందాలను రాష్ట్రంలోకి పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేశామని చెప్పారు. తద్వారా, ఎక్కడైనా భారీ వర్షాలు, తుఫానులు వచ్చినా, వెంటనే సమీపంలోని ఎన్‌డిఆర్ఎఫ్ ఈ బృందాలు చేరుకుంటాయని కలెక్టర్లకు తెలిపింది. దీనితో పాటు, ఈ సారి 3 ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భారీ వర్షాలు వచ్చే జిల్లాల్లో ఈసారి ప్రత్యేకంగా అదనపు బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఔఆఖీఈ కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న అన్ని ఫైర స్టేషన్లలో సిబ్బందికి ప్రత్యేకంగా విపత్తుల నివారణ చర్యలపై శిక్షణను ఇప్పించామని అన్నారు. హైదరాబాద్ తోపాటు శివారు ప్రాంతాలకు తక్షణమి స్పందించేలా హైడ్రా బృందాలను ఏర్పాటు చేసాం. భారీ వర్షాలు, ఆకస్మిక వర్షాలు వస్తే నష్టాలను తగ్గించడానికి పై చర్యలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశముంటే, సంబంధిత జిల్లాలకు కేటాయించిన బృందాలతో టచ్ లో ఉండాలని ఆయా బృందాల వివరాలు సంబంధిత అధికారులకు కూడా ఇవ్వాలని సూచించారు. అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల ఫైర్ ఆఫీసర్లతో సంప్రదిస్తూ, స్టేట్ డిజాస్టర్ ఫోర్స్ సేవలను పొందాలని, అత్యవసర పరిస్థితుల్లో ఔఆఖీఈ సేవలు కావాలంటే స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖతో టచ్ లో ఉండాలని పేర్కొన్నారు. విపత్తుల నివారణలో సుశిక్షితులైన సింగరేణి కాలరీస్ సిబ్బంది సేవలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. తమ జిల్లాలోని వరదలు, వర్షాల వల్లముంపు ప్రాంతాలు, ఇతర సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీచేశారు.

**రాగల మూడ్రోజులు వర్షాలు**

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం సూచన**

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ఆదేశించారు. ఇక వాతావరణశాఖ ప్రకారం మరో రెండు రోజులు వర్షాలు పడతాయన్న కారణం చేత సీఎం అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.



## పుష్కరాలకు పోటెత్తుతున్న భక్తులు

**కాళేశ్వరం,మే 21 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. భక్తులు తెలంగాణ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కేవలం కొన్నిరోజులే పుష్కరాలు ఉండడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. మహిళలు నదీ తీరాన దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకుంటున్నారు. పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పర్యవేక్షించారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ బోటులో వారు ప్రయాణించారు.

## నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

**సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం**

**కెటిఆర్‌ను హెచ్చరించిన విప్ బీర్ల ఐలయ్య**



**హైదరాబాద్,మే 21 :** కేటీఆర్ అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చెక్కినట్లుగా ప్రవర్తిస్తున్నాడని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు కెటిఆర్ జాగ్రత్తగా మాట్లాడాలని ఆయన ధ్వజమెత్తారు. నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి గురించి అనవసరంగా మాట్లాడటం తగదన్నారు. అంతే కాకుండా కేటీఆర్ తన నోరును అదుపులో పెట్టుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేసారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఉమ్మడి జిల్లా మంత్రులు అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తాగు, సాగు నీటి ప్రాజెక్టుల పరంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ముందుండి వాటిని నడిపిస్తున్నారు. మరోవైపు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఢిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి జిల్లాలో రోడ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఇక కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలి కులేశ్వరంగా మారిందని ఎద్దేవా చేసారు. ఈసారి కాళేశ్వరం లేకపోయినా రికార్డు స్థాయిలో పంట పండింది. ఇది మీ కళ్ళకి కనిపించడం లేదా? నల్గొండ జిల్లా మా హయాంలో అన్నం పెట్టే జిల్లాగా మారింది. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దుతున్నారని అన్నారు. స్కాంల చరిత్ర ఆ పార్టీదే అని బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేసారు. ఇక వేయి ఎలుకలు తినిన పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్టుగా కేసీఆర్ ప్రవర్తిస్తున్నాడని.. కేటీఆర్ మా సీఎంపై నోరు జారితే, నోటిని యాసిడ్‌తో కడుగుతాం.. జాగ్రత్తగా ఉండాలని బీర్ల ఐలయ్య హెచ్చరించారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చిల్లర విమర్శలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర

**బిజెపి, బిఆర్ఎస్, టిడిపి ఏకమయ్యాయి**

**ఎంపి మల్లు రవి సంచలన ఆరోపణలు**



**హైదరాబాద్,మే 21 :** తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు పనిగట్టుకుని ఇదే పనిలో ఉన్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ చేయబోతున్నాయని బాంబు పేల్చారు. ముగ్గురు కలిసి ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుందన్నారు. కెసిఆర్ కు కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టానికి అతీతులా? ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకి వెళ్ళారు అని అన్నారు. బిహార్ లో లాలు ప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లలేదా? కేసీఆర్, హరీష్, ఈటెల కమిషన్ ముందు హాజరు కావాలన్నారు. నోటీసులు అందకపోవడం మనం ఏమైనా అమెరికాలో ఉన్నామా? విద్యుత్ కమిషన్ విషయంలో కెసిఆర్ తప్పు చేశారు. ఇప్పుడైనా కాళేశ్వరం కమిషన్ కు సహకరించాలని మల్లు రవి సూచించారు.

## ప్రతికూల వాతావరణ పరిస్థితులు

**ఉత్తమ్ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్**

**నల్లగొండ,మే 21 :** తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అత్యవసర ల్యాండింగ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో అప్రమత్తమైన పైలట్ వాతావరణ శాఖ సూచన మేరకు కోదాడలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. కోదాడ నుంచి హుజూర్ నగర్ కు రోడ్డు మార్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ బయలుదేరుతారని అధికారులు వెల్లడించారు.



# బహిర్గతం చేయరాని విషయాలపై వ్యాఖ్యలా?


దేశ సార్వభౌమాధికార విషయంలో ఏ పార్టీ అయినా ఒక్కటిగా ఉండాల్సిందే. అంతర్జాతీయ విషయాల్లో ఏకముఖంగా సాగాలి. ఇటీవలి పాక్‌తో కాల్పుల ఘటనకు సంబంధించి అందరూ ఒక్కతాటిపైనే ఉన్నట్లు కనిపించినా మెల్లగా స్వరం మారుస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తీరు అనుమానాస్పదంగా ఉంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల వ్యాఖ్యలు రక్షణ దళాల సమర్థతను శంకించేలా ఉన్నాయి. నిజానికి పహల్గామ్ దాడి తరవాత కూడా పిచ్చికూతలు కూసిన వారి వ్యాఖ్యలను పాకిస్థాన్ రికార్డు చేసి, వాటిని ప్రపంచ దేశాల ముందుంచింది. పహల్గామ్ దాడి విషయంలో హిందువువేనా అని నిర్ధారించుకుని కాల్పులు జరిపారు. దీనిపై కొందరు నేతలు అవాకులు చవాకులు పేలారు. అదంతా ఉత్తిదేనని, అలాంటిదేమీ జరగేలదని కొందరు అన్నారు. ఇప్పుడేమో ఖర్గే, అసలది యుద్ధమే కాదు..చిన్న యుద్ధమే అంటూ దీరాలు తీస్తున్నారు. రాహుల్ మాత్రం మనవి ఎన్ని విమానాలు కూలాయని ఆరా తీస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలు. అనుమానాలు ఉంటే రక్షణశాఖ అధికారులను కలిసి తెలుసుకోవచ్చు. అలాగే తెలుసుకున్న సమాచారాన్ని గుట్టు చప్పుడు కాకుండా కాపాడుకోవాలి. తాజాగా జరిగిన భారత్-పాకిస్తాన్ ఘర్షణలతో అర్ధాంతరంగా రెండు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పుకోవడం వెనక కారణాలు చెప్పాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ తదితర పార్టీల తీరు కేవలం పాక్‌కు మాత్రమే అనుకులంగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ఇది చిన్నపాటి యుద్దమేనని, కాల్పులు ఎందుకు ఇరమించారని నిలదీస్తున్నారు. మనవి ఎన్ని విమానాలు కూలాయని రాహుల్ అంటున్నారు. శశిథరూర్‌ను విదేశీశాకు వెళ్లే బృందందలో ఎంపిక చేస్తే తట్టుకోవడం లేదు. గతంలో ఐక్యరాజ్యసమితిలో పనిచేసిన అనుభవం థరూర్‌కు ఉంది. ఇకపోతే అమెరికా తీరు కూడా అనుమానాస్పదంగా ఉంది. పాక్, భారత్ ఘర్షణలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా తామే రెండు దేశాలను ఒప్పించి, కాల్పుల విరమణకు దోహదం చేశామని చెప్పుకోవడం ..తరవాత నా ప్రమేయం లేదనడం వంటివన్నీ చూస్తున్నాం. అయితే ఇందులో అమెరికా ప్రమేయం లేదని భారత్ పదేపదే స్పష్టం చేస్తూ రావడం గమనిస్తే తెరవెనుక చీకటి రహస్యాలు దాగి ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి. ముందురోజు కూడా ఈ ఘర్షణ విషయంలో జోక్యం చేసుకోనని చెబుతూ వచ్చిన అమెరికా అంత అకస్మాత్తుగా ఎందుకు కాల్పుల విరమణ జరపాలని రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చిందన్నది కూడా ముఖ్యమే. ఇజ్రాయిల్‌ను, రష్యాను ఇలాంటి సందర్భాల్లో ఒత్తిడి చేయలేక పోయింది. తన మాట వినకపోతే వాణిజ్య సంబంధాలు నిలిపివేస్తామని బెదిరించడంతో రెండు దేశాలు దారికి వచ్చాయని స్వయంగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ఇదే సమయంలో పాకిస్తాన్ అణుస్థావరం అని చెబుతున్న కిరానా హిల్స్ వద్ద భారత్ వైమానిక దళం క్షిపణులు ప్రయోగించడంతో అణుధార్మికత లీకేజీ జరగడంతో అమెరికా రంగంలోకి దిగి ఒత్తిడి తెచ్చిందనే ప్రచారం కూడా జరుగుతోంది.అయితే, అక్కడ అణుస్థావరం ఉన్నట్లు తమకు తెలియదని, ఆ ప్రాంతంలో అసలు తాము క్షిపణులనే ప్రయోగించలేదని భారత వైమానిక దళాధికారి స్పష్టం చేశారు. కిరానా హిల్స్ లో ఎలాంటి లీకేజీ జరగలేదని 'ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఎమ్జ్గం÷న్సీచెబుతోంది. అసలు కిరానా హిల్స్‌పై వస్తున్న వార్తలపై పాకిస్తాన్ ఎందుకు మౌనం పాటిస్తోంది? దాయాది దేశం కిరానా హిల్స్ విషయంలో ఏమైనా దాచిపెడుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ భారత్‌పై అణ్వస్త్రాలు ప్రయోగించ డానికి సిద్ధమవుతుండగా, కట్టడి చేసేందుకు భారత్ క్షిపణి ప్రయోగించిందనే కథనాలు కూడా వెలువడ్డాయి. అణుదాడుల గురించి దాయాది దేశం నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తాజాగా తేల్చి చెప్పారు. బరోవైపు పాక్ అణుదాడి హెచ్చరికలను ప్రధాని మోడీ కూడా కొట్టి

పారేశారు. ఇలాంటి హెచ్చరికలతో భారత్‌ను బెదరించలేదరని అన్నారు. కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వస్త్రాల స్థావరం ఉందని, రెండు దేశాల ఘర్షణ ఆ ప్రాంతానికి ఎక్కడ విస్తరిస్తుందో అన్నభయంతోనే కాల్పుల విరమణ జరిగే విధంగా రెండు దేశాలకు అమెరికా నచ్చచెప్పే ప్రయత్నం చేసిందని భావించాల్సి వస్తుంది. ఆ ప్రయత్నం కూడా రష్యా- ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల మాదిరిగా సుదీర్ఘంగా చర్చలతో కాలయాపన చేయకుండా తక్షణమే అమలులోకి వచ్చే విధంగా ప్రయత్నం జరిగిన్నట్లు స్పష్టం అవుతుంది. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో ఈ ఘర్షణలతో జరిగిన దాడులు, నష్టాల వివరాల గురించి పలువురు ఎంపిలు ప్రశ్నించగా 'జాతీయ భద్రత' దృష్ట్యా అటువంటి వివరాలు వెల్లడించ లేమని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొనడం గమనార్హం. ఏదేమైనా ఇటీవల చోటు చేసుకున్న భారత్ పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి ప్రభుత్వ వాదనను విశ్వసించాల్సిందే. ఇందులో ఈకలు పీకాల్సిన పనిలేదు. గతంలో ఇందిర చేసిందే యుద్ధం.,.మోడీ యుద్ధం ఏమీ చేయలేదనడం కూడా సరికాదు. కాంగ్రెస్ నేతలు ఆచితూచి మాట్లాడితే మంచిది. దేశం ముందు అంతా సమానమే. మన భద్రత, సార్వభౌమాధికారం కూడా ముఖ్యమే. ఇలాంటి సమయంలో అనవసర వ్యాఖ్యలు చేసి ప్రపంచం ముందు మనలను మనం చులకన చేసుకోరాదు. ఈ విషయంలో ఖర్గే , రాహుల్ తదితరులు సంయమనం పాటించాలి. అతిగా మాట్లాడి పాకిస్థాన్‌కు ఉప్పందించే ప్రయత్నం చేయరాదు.

# కిరానా హిల్స్ అణుస్థావరమా...

### లేక అమెరికా అణ్వాయుధ నిల్వలా

### ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న అనుమనాలు




**న్యూఢిల్లీ,మే 21 :** పాకిస్థాన్ సర్గోదా జిల్లాలోని కిరానా హిల్స్‌లో అణు దాడులకు ఉపయోగించే టాక్టికల్ న్యూక్లియర్ వార్‌హెడ్‌లను ఉంచినట్లు వెలువడిన కథనాల పట్లనే మొత్తం ప్రపంచం నేడు దృష్టి సారిస్తోంది. ఇంతకూ ఇవి పాక్‌కు చెందినవా లేక, అమెరికా ఇక్కడ దాచిందా అన్న ప్రశ్న వస్తోంది. అంతర్జాతీయ సమాజం కూడా దీనిపై అనుమానాలు వ్యక్తం చే÷-తోంది. కిరానాహిల్స్ సమీపంలో అణుస్థావరాలపై భారత్ వైమానిక దాడుల తరవాతనే హఠాత్తుగా పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ట్రంప్ కూడా దీనిని సమర్థించారు. అందుకే ఇప్పుడు పాక్, అమెరికాల తీరుపై అనుమానాలు వస్తున్నాయి. పాక్‌కు అనుకూలంగా అమెరికా మాట్లాడడం కూడా అనుమానాలు కలిగిస్తున్నాయి. ఎందుకంటే కిరానాహిల్స్‌కు దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోనే ముసఫ్ ఎయిర్ బేస్ ఉంది. భారత్ దాడి చేసిన 11 ఎయిర్ బేస్‌లలో ఇది ఒకటి. ఇక్కడి నుంచి కిరానా హిల్స్‌కు కనెక్షన్ ఉందని అంటున్నారు. దీంతో ఇక్కడే వార్‌హెడ్లకు నష్టం జరిగి రేడియో యాక్టివ్ రిలీజ్ అయ్యి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడు తున్నాయి. ఇక్కడే భారీ విధ్వంసం సృష్టించే అణు దాడులు చేసే స్ట్రాటజిక్ న్యూక్లియర్ వార్‌హెడ్లను పాక్ నిల్వచేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెలవరించింది. ఈ నేపథ్యంలో ఇక్కడ అణుధార్మికత వెలువడి ఉండవచ్చన్నది ఆ కథనాల సారాంశం. అమెరికాకు చెందిన సిఐఎ మాజీ అధికారి డెరెక్ గ్రాస్మన్ కూడా ఈ వాదనను బలపర్చారు. ఇదే సందర్భంలో పాకిస్తాన్‌లోని ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసిన తర్వాత అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీకి చెందిన న్యూక్లియర్ ఎమర్జెన్సీ సపోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ బి350 ఎంఎంఎస్ పాక్ గగనతలంలోకి వచ్చినట్లు పలు అంతర్జాతీయ వార్తా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ విమానం ద్వారా రేడియోధార్మిక యాక్టివిటీని అంచనా వేస్తారు. అణు కర్మాగార ప్రమాదాల తర్వాత రేడియేషన్ లీక్‌లను పర్యవేక్షించడం, రేడియో లాజికల్ సంఘటనల సమయంలో అత్యవసర సేవలకు ఈ విమానాన్ని మోహరిస్తారు. ఈ పరిణామాలు అన్నింటిని లోతుగా విశ్లేషణ జరిపితే భారత్‌పై అణ్వస్త్రాలను ఉపయోగించే ప్రయత్నం పాకిస్తాన్ చేసిన దాఖలాలు కనిపించకపోయినా కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వాయుధ స్థావరం నెలకొన్నట్లు మాత్రం స్పష్టం అవుతుంది. అయితే, అమెరికా ఆదుర్దాగా ఈ విషయంలో స్పందించడం బట్టి చూస్తుంటే ఈ స్థావరం పాకిస్థాన్‌కు చెందింది కాకపోవచ్చని, అమెరికాకు సంబంధించినది కావచ్చనే అనుమానాలు బలంగా వ్యాపిస్తున్నాయి. కిరానా హిల్స్‌కు సంబంధించిన చిత్రాలను గూగుల్‌లో వెడల్పుగా చేసి చూస్తుంటే అక్కడ భూగర్భంలో భారీ స్థావరాలు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఒక చిత్రంలో 2019 అక్టోబర్‌లో పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్‌లోని అటువంటి అణు బంకర్లలో ఒకదానిలోకి ఏదో ఒకటి తీసుకువెళు తున్న దృశ్యం కనిపిస్తుంది. సుమారు 150 విశాలమైన బంకర్లు ఉన్నట్లు, ఒకొక్క బంకర్ ద్వారమే 120 మీటర్ల వరకు ఉన్నట్లు చిత్రాలు కనిపిస్తున్నాయి. ఆ బంకర్లు బలమైన లోహాలతో తయారు చేసి ఉండవచ్చని, వాటిని ఇసుకతో కప్పి, చెట్లు వచ్చే విధంగా చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచంలో బహుశా మరెక్కడా ఇంతటి భారీ బంకర్లు, విశాలమైన ప్రాంగణాలలో సైనికులకు లేకపోవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. అంతటి భారీ బంకర్లను నిర్మించే సామర్థ్యం, ఆర్థికంగా వెసులుబాటు పాకిస్తాన్‌కు ఉండే అవకాశం లేదని, అమెరికా స్వయంగా తన సైనిక ప్రయోజనాలకోసం నిర్మించుకొని ఉండవచ్చనే అనుమానాలు కూడా ఈ సందర్భంగా కలుగుతున్నాయి. పైగా, వ్యూహాత్మకంగా కిరానా హిల్స్ భౌగోళిక ప్రాంతం నెలకొన్న ప్రాధాన్యత కూడా ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలో అమెరికా తర్వాత అతి పెద్ద సైన్యం కలిగిన రష్యా, చైనా దేశాలు ఇక్కడకు సమీపంలో ఉన్నాయి. ఇక్కడి నుండి దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలపై క్షిపణులు, అణ్వస్త్రాలను ప్రయోగించేందుకు సౌలభ్యంగా ఉంటుంది. ముఖ్యంగా ప్లూటోనియం డర్టీ బాంబులను ఉపయోగించి మొత్తం భారతదేశపు సామర్థ్యంపై రేడియేషన్ ప్రభావం కలిగించే అవకాశం ఉంటుంది. అంటే సగానికి పైగా ప్రపంచంపై సైనికంగా ఆధిపత్యం వహించేందుకు వ్యూహాత్మకంగా అనుకూలంగా ఉండే ప్రాంతంగా రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు.మరోవంక, తమ దేశ అణ్వస్త్రాలపై భారత్ దాడి చేసిందని ఒప్పుకుంటే అంతర్జాతీయ వేదికపై తమ పరువు పోతుందన్న ఆలోచనలో దాయాది దేశం ఉన్నట్లు నిపుణులు అంటున్నారు. అంతేకాదు, ఈ అంశంపై దేశ ప్రజలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తుందని పాకిస్తాన్ భయపడి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే, న్యూక్లియర్ వార్‌హెడ్స్ కూడా రక్షించుకోలేనంత శక్తిహీనంగా పాలకులు తయారయ్యారని స్వదేశంలోనే ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. దానితో కిరానా హిల్స్‌లో వాస్తవ పరిస్థితిని ప్రపంచానికి తెలియకుండా దాచిపెడుతున్నట్లు తెలుస్తోంది. అందుకనే కిరానా హిల్స్‌లో అణ్వస్త్రాలు ఉన్నాయనే కథనాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఈ కథనాలపై పాకిస్తాన్‌తో పాటు అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలు సహితం మౌనం వహిస్తూ ఉండటం గమనార్హం. భారత్ కేవలం పాకిస్తాన్ అణ్వస్త్రాలు ప్రయోగించే ప్రయత్నం చేయలేదని మాత్రమే చెప్పింది గాని, అక్కడ అటువంటి ఆయుధాలు లేవని మాత్రం చెప్పడం లేదు. పైగా ఈ పరిణామాలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఆ దేశంలోని అణ్వస్త్రాలను ఐఎఇఎ పర్యవేక్షణ కిందకు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి నిలయంగా ఉన్న దేశంలో అణ్వస్త్రాలు ప్రపంచ శాంతికి ప్రమాదకారి కాగలవని ఆయన హెచ్చరించారు. కానీ, ఆయన వ్యక్తం చేసిన ఆందోళనలపై పాకిస్తాన్ సైతం స్పందించే ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయమై ఇప్పటి వరకు తాము అణ్వస్త్రం గల దేశం అంటూ భారత్‌ను బెదిరిస్తూ వస్తున్న పాకిస్తాన్ తాజా ఘటనలతో వాటిని నేలమట్టం చేయగల సామర్థ్యం భారత్‌కు ఉందనే సంకేతం ఇచ్చినట్లయింది. పాకిస్తాన్‌కు అణుదాడి ఆలోచన వచ్చే లోపే ఆ స్థావరాలను నామరూపాల్లేకుండా చేస్తామన్న సంకేతాలను భారత్ ఇచ్చినట్టు కావడంతో భారత్ చేసిన ఈ హెచ్చరికను పాకిస్తాన్ బహిరంగంగా ఒప్పుకోలేక మౌనం పాటిస్తుందా? అనే అనుమానం కూడా కలుగుతోంది.


# దేశంలో మళ్లీ కరోనా బెల్స్

### ముంబైలో అత్యధికంగా పాజిటివ్ కేసులు

### జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ,మే 21 :** దక్షిణాసియాలో కొవిడ్-19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే, మరణాలు కూడా సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి మహారాష్ట్ర లో ఏకంగా వందకుపైగా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. మొత్తం 6,066 స్వాబ్ టెస్ట్‌లు చేయగా 106 కేసులు పాజిటివ్‌గా తేలినట్లు చెప్పారు. అందులో కేవలం 101 మంది ముంబైకి చెందిన వారే ఉండటం గమనార్హం. మిగిలిన వారు థానే, పూణె, కొల్హాపూర్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 పాజిటివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో 16 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. జనవరి నుంచి రెండు కొవిడ్ సంబంధిత మరణాలు కూడా నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంగళవారం తెలిపింది. మరణించిన వారిలో ఒకరు క్యాన్సర్ రోగి అని పేర్కొంది. దేశంలో కొవిడ్ పరిస్థితి నియంత్రణలో ఉందని, ఆందోళన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. జలుబు, దగ్గుతో బాధపడుతున్న రోగులతోపాటు ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించిన రోగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దవాఖానలను ఆదేశించింది.

సింగపూర్, చైనా, థాయ్‌లాండ్‌లో కొవిడ్ పెరుగుదల తీవ్రంగా ఉంది. ఏప్రిల్ చివరి వారంలో 11వేల కేసులు సింగపూర్‌లో నమోదుకాగా, మే మొదటి వారానికి ఆ సంఖ్య 14,000 దాటింది. హాంకాంగ్‌లో మే మొదటివారంలో 1000కిపైగా కొత్త కేసులు నమోదుకాగా, 33 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనాలోనూ కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, ఫ్లూ లక్షణాలతో దవాఖానల్లో చేరే వారి సంఖ్య సాధారణం కంటే రెట్టింపు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్.1, దాని సబ్‌వేరియంట్‌లే కారణమని అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్‌ల వ్యాప్తి ఎక్కువగా ఉన్నదని సింగపూర్ తెలిపింది.





# రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

### ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారన్న ఖర్గే

### తండ్రితో జ్ఞాపకాలను నెమరు వేసుకున్న రాహుల్

**న్యూఢిల్లీ,మే 21 :** భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేడు 34వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ తనయుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలు ఢిల్లీలోని వీర్ భూమి రాజీవ్ స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు కూడా స్మారక ప్రదేశంలో రాజీవ్‌కి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనను భారతదేశ ముద్దుబిడ్డ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలని ప్రస్తావిస్తూ ఖర్గే ఎక్స్ పోస్టు చేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోనే 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టెలికాం, ఐటి విప్లవానికి నాయకత్వం వహించారు. కంప్యూటరీకరణను అమలు చేశారు. సమ్మిళిత అభ్యాసంపై దృష్టి సారించిన కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. రాజీవ్‌గాంధీ లక్షలాది మంది భారతీయులలో ఆశను ప్రేరేపించారు. 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేయడంలో ఆయన దార్శనికత, సాహసోపేతమైన నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయి అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ÷ాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాహుల్ తన తండ్రి రాజీవ్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటోకు జతగా 'నాన్న మీ జ్ఞాపకాలు నన్ను ప్రతి అడుగులోనూ నడిపిస్తాయి. మీ నెరవేరని కలలను నిజం చేయడమే నా సంకల్పం. నేను వాటిని ఖచ్చితంగా నెరవేరుస్తాను' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ÷ాజీవ్‌గాంధీ 40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 1984 నుంచి 1989 డిసెంబర్ 2 వరకు ఆయన ప్రధానిగా ఉన్నారు. తమిళ ఈలం ఆత్మాహుతి దాడిలో ఆయన దుర్మరణం చెందారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
22 మే 2025


# ఢిల్లీ ఇక ఇంటికే!

## ప్లేఆఫ్స్‌కి దూసుకెళ్లిన ముంబై

ఐపీఎల్లో భాగంగా నేడు జరిగిన కీలక మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ ఢిల్లీపై ఘన విజయం సాధించింది. ఈ విజయంతో ప్లేఆఫ్స బర్త్ ఖరారు చేసుకున్న ముంబై%ొ% ఇప్పటికే అర్హత పొందిన గుజరాత్, బెంగళూరు, పంజాబ్ జట్ల సరసన చేరింది. ఈ పరాజయంతో ఢిల్లీ జట్టు టోర్నమెంట్‌కి గుడ్‌బై చెప్పింది. ముంబై గ్రౌండ్ వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో 181 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీకి ఆరంభం నుంచే కష్టాలు మొదలయ్యాయి. బౌలర్ల ధాటికి తలొగ్గిన ఢిల్లీ 121 పరుగులకే కుప్పకూలింది. దీంతో ముంబై ఇండియన్స్ 59 పరుగుల తేడాతో విజయం సాధించింది. కాగా, ముంబై నిర్దేశించిన టార్గెట్ ఛేదించడంలో ఢిల్లీ బ్యాటర్లు పూర్తిగా విఫలమయ్యారు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 4.2 ఓవర్లలో కేవలం 27 పరుగులకే ముగ్గురు కీలక బ్యాటర్లను కోల్పోయింది. కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ (6), కేఎల్ రాహుల్ (11), అభిషేక్ పోరేల్ (6) స్వల్ప స్కోర్లు చేసి పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చిన సమీర్ రిజ్వీ (39), విప్రాజ్ నిగ్గం (20) మంచి ప్రయత్నం చేసినా, ముంబై బౌలర్ల దెబ్బకు ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. మిగిలిన ఆటగాళ్లు ట్రిస్టన్ స్టబ్స్ (2), అషుతోష్ శర్మ (18), మాధవ్ తివారీ (3) అంచనాలను అందుకోలేకపోయారు. ముంబై బౌలర్లలో మిచెల్ శాంట్నర్ మూడు, జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు తీశారు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, విల్ జాక్స్, కరణ్ శర్మ తలా ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ముంబై ప్లేఆఫ్స బరిలోకి అడుగుపెట్టగా, ఢిల్లీ జట్టు సీజన్‌కి వీడ్కోలు చెప్పింది.



## మే 24న ముహూర్తం

### టీమ్ఇండియా టెస్ట్ కెప్టెన్ ప్రకటనకు తేదీ ఖరారు!



ముంబై : టెస్టులలో భారత క్రికెట్ జట్టును నడిపించే కొత్త నాయకుడెవరో ఈనెల 24న తేలనుంది. రోహిత్‌శర్మ రిటైర్మెంట్ నేపథ్యంలో టెస్టులకు కొత్త సారథిని రాబోయే శనివారం ప్రకటించేందుకు బీసీసీఐ ముహూర్తం ఖరారు చేసింది. కెప్టెన్‌తో పాటు ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు భారత జట్టునూ అదే రోజు ప్రకటించనున్నట్టు సమాచారం. టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ముంబైలో ఇందుకు సంబంధిం చిన వివరాలను వెల్లడించనున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి.

## కటౌట్ ఎత్తుకెళ్లిన కమిన్స్..

### వీడియో చూస్తే నవ్వాగదు!

సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ప్యాట్ కమిన్స్ మైదానంలో కాస్త గంభీరంగా కనిపించినా.. గ్రౌండ్ దాటితే చాలా కూల్‌గా ఉంటాడు. సొంత జట్టు ఆటగాళ్లతో పాటు ఇతర టీమ్స్ ప్లేయర్లతోనూ సులువుగా కలసిపోతాడు. యువకులు, ఇతర ఆటగాళ్లపై ఒత్తిడి పడకుండా ఉండేందుకు జోక్స్ కూడా వేస్తుంటాడు. తాజాగా అలాంటి ఓ పని చేసి అందర్నీ పొట్ట చెక్కలయ్యేలా నవ్వించాడు కమిన్స్. కటౌట్ ఎత్తుకెళ్లి ఊహించని విధంగా సర్‌ప్రైజ్ చేశాడు సన్‌రైజర్స్ సారథి. ఈ వీడియో చూస్తే మాత్రం నవ్వాగదు. అసలేం జరిగిందంటే..

**కటౌట్ పట్టుకొని..**

లక్నో సూపర్ జెయింట్స్-సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మే 19న మ్యాచ్ జరిగింది. ఇందులో 6 వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టును చిత్తు చేసింది కమిన్స్ సేన. 205 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 10 బంతులు ఉండగానే ఛేదించింది ఆరెంజ్ ఆర్మీ. దీంతో గెలిచి ప్లేఆఫ్స రేసులో నిలుద్దామని అనుకున్న పంత్ సేన ఆశలు ఆవిరయ్యాయి. విజయాల్లేక అల్లాడుతున్న ఎస్‌ఆర్‌హెచ్ ఈ గెలుపుతో ఊపిరి పీల్చుకుంది. కాగా, మ్యాచ్ ముగిసిన తర్వాత లక్నో ఓపెనర్ మిచెల్ మార్ష్ కటౌట్ తీసుకెళ్తూ కనిపించాడు కమిన్స్. ఆ కటౌట్‌తో సన్‌రైజర్స్ టీమ్ బస్‌లోకి వచ్చిన ప్యాట్.. మార్ష్ ఫొటో చూపిస్తూ తన ఫ్రెండ్ అని చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కమిన్స్ చేసిన పనికి బస్‌లోని మిగిలిన ఆటగాళ్లంతా పడి పడి నవ్వారు. ఇది టీమ్ హోటల్ దగ్గర్లో తీసినదా లేదా లక్నో నగరంలోని మరేదైనా ప్రాంతంలో తీసిన వీడియోనా అనేది క్లారిటీ లేదు. ఇది చూసిన నెటిజన్స్.. బెస్ట్ ఫ్రెండ్స్ ఇలాగే ఉంటారేమోనని అంటున్నారు. వాటే ఫ్రెండ్‌షిప్ అని కామెంట్స్ చేస్తున్నారు.





## ఎక్స్‌ట్రా టైమ్ ఇప్పుడా

### తమకు అన్యాయం జరిగిందన్న నైట్‌రైడర్స్

న్యూఢిల్లీ: ఈ సీజన్ మధ్యలో ఐపీఎల్ మ్యాచ్‌లకు ఎక్స్‌ట్రా టైమ్ (అదనపు సమయం)ను కేటాయించడాన్ని కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తప్పుపట్టింది. ఈ అంశంలో తమకు అన్యాయం జరిగిందని ఆ జట్టు సీఈవో వెంకీ మైసూర్.. ఐపీఎల్ సీఓఓ హేమంగ్ అమిన్‌ను ఈ-మెయిల్ ద్వారా ప్రశ్నించాడు. ప్లేఆఫ్స నేపథ్యంలో వర్షం కారణంగా కీలకమైన మ్యాచ్‌లు రద్దు కాకూడదన్న ఉద్దేశంతో ఈసారి లీగ్‌లో మిగతా మ్యాచ్‌లకు అదనంగా గంట సమయాన్ని కేటాయించారు. అయితే, ఈ కొత్త నిబంధనను ఐపీఎల్ పునరుద్ధరణ జరిగిన మూ్డ్రోజుల తర్వాత అంటే.. ఈనెల 20 నుంచి జరిగే మ్యాచ్‌ల నుంచి వర్తిస్తుందని ప్రకటించారు. దీనిపైనే వెంకీ మైసూర్ మండిపడ్డాడు. 'ఐపీఎల్ పునరుద్ధరణతోనే అదనపు గంట సమయం ప్రస్తావన ఎందుకు తీసుకురాలేదు? లీగ్ మళ్లీ మొదలయ్యాక తొలి మ్యాచ్‌లో భాగంగా ఈనెల 17న బెంగళూరులో ఆర్సీబీతో నైట్‌రైడర్స్ పోరు వర్షంతో రద్దయింది. దీంతో మా జట్టు ప్లేఆఫ్స రేసు నుంచి నిష్క్రమించింది. మ్యాచ్‌కు రెండ్రోజుల ముందే బెంగళూరులో భారీ వర్షం పడింది. మా మ్యాచ్‌కు కూడా వర్షం ముప్పు ఉందని వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా.. బీసీసీఐ, ఐపీఎల్ సీఓఓ అప్పుడు మౌనంగా ఉన్నారు. మ్యాచ్‌లకు అదనంగా గంట సమయం ఉంటుందని ఆరోజే ప్రకటించి ఉంటే.. మా మ్యాచ్ కనీసం ఐదు ఓవర్లపాటైనా జరిగి ఉండేది. అప్పుడు మా జట్టు ప్లేఆఫ్స అవకాశాలకు చాన్స్ ఉండేదేమో! ఇప్పుడేమో ఈనెల 20 నుంచి మ్యాచ్‌లకు ఎక్స్‌ట్రా టైమ్ వర్తిస్తుందని చెబుతున్నారు. ఈ విషయంలో మాకు అన్యాయం జరిగినట్టే కదా!' అని ఈ-మెయిల్‌లో వెంకీ మండిపడ్డాడు. కోల్‌కతానే కాదు మరికొన్ని జట్లు కూడా.. సీజన్ మధ్యలో నిబంధనల మార్పును తప్పుపడుతున్నాయి.



## కనక్‌కు స్వర్ణం

న్యూఢిల్లీ: భారత యువ షూటర్ కనక్ ఐఎసఎసఎఫ్ జూనియర్ ప్రపంచ కప్‌లో స్వర్ణ పతకంతో సత్తా చాటింది. జర్మనీలోని సుల్ నగరంలో బుధవారం జరిగిన ఈ మెగా ఈవెంట్‌లోని మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్స్‌లో 17 ఏళ్ల కనక్ 239 పాయిం ట్లు స్కోరు చేసి విజేతగా నిలిచింది. మాల్డోవాకు చెందిన అన్నా డుల్క్‌కు రజతం, తైపీ షూటర్ యెన్ చెంగ్‌కు కాంస్యం దక్కాయి.

**నగాల్ పరాజయం**

పారిస్: భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ ఫ్రెంచ్ ఓపెన్ సింగిల్స్ మెయిన్ డ్రాకు అర్హత సాధించడంలో విఫలమయ్యాడు. బుధవారం జరిగిన క్వాలిఫయింగ్ రెండో రౌండ్‌లో సుమిత్ 2-6, 4-6తో జూరిజ్ రోడియోనోవ్ (ఆస్ట్రియా) చేతిలో చిత్తయ్యాడు. అంతకుముందు జరిగిన తొలి రౌండ్‌లో మిచెల్ క్రూగెర్ (అమెరికా)పై సుమిత్ గెలిచాడు.

## అబ్బాయిలు ముందుకు.. అమ్మాయిలు ఇంటికి

### ప్రణయ్, శ్రీకాంత్ ముందంజ..

### తొలి రౌండ్‌లోనే సింధు, బన్సోద్, ఉన్నతి ఔట్



కౌలాలంపూర్ : మలేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో తొలి రోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్, కరుణాకరన్, ఆయుష్ శెట్టి రెండో రౌండ్‌కు ముందుంజ వేయగా.. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, మాళవిక బన్సోద్, ఉన్నతి హుడా, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే ఇంటిబాట పట్టారు. ప్రణయ్ 19-21, 21-17, 21-16తో నిషిమొటో(జపాన్)పై పోరాడి గెలిచాడు.కరుణాకరన్ 21-13, 21-14తో చౌ టైన్ చెన్ (చైనీస్ తైపీ)ను చిత్తు చేశాడు. ఆయుష్ 20-22, 21-10, 21-8తో బ్రియాన్ యంగ్ (కెనడా)ను ఓడించాడు. శ్రీకాంత్ 23-21, 21-13, 21-11తో ఆరో సీడ్ లు గువాంగ్ జు (చైనా)కు షాకిచ్చాడు. కానీ ప్రియాన్షు రజావత్ 21-15, 21-17తో జేసన్ (సింగపూర్) చేతిలో ఓడాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జోడీ 21-18, 15-21, 21-14తో మౌలానా-జమిల్ (ఇండోనేషియా)ను ఓడిం చి రెండో రౌండ్‌కు అర్హత సాధించింది.



## ఈ స్పోర్ట్స్ వరల్డ్ కప్‌నకు అర్జున్

న్యూఢిల్లీ: తెలుగు గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేసి ఈ-స్పోర్ట్స్ వరల్డ్ కప్ చెస్ టోర్నీకి అర్హత సాధించాడు. 12 మంది క్రీడాకారులు పోటీపడే ఈ వరల్డ్ కప్ జులై 7 నుంచి ఆగస్టు 24 వరకు సౌదీ అరేబియాలో జరగనుంది. ఆన్‌లైన్ ఈవెంట్ అయిన చాంపియన్స్ చెస్ టూర్(సీసీటీ)లో టాప్-12లో నిలవడంతో అర్జున్ ఈ-స్పోర్ట్స్ వరల్డ్‌కపనకు బెర్త్ దక్కించుకున్నాడు. దీంతో ఈ మెగా టోర్నీకి ఎంపికైన తొలి భారత ఆటగాడిగా అర్జున్ రికార్డుకెక్కాడు. సీసీటీలో భాగంగా ఈ ఏడాది ఆరంభంలో చెసబుల్ మాస్టర్స్ నిర్వహించగా.. ప్రస్తుతం క్లాసిక్ ఈవెంట్ జరుగుతోంది. ఇప్పటికే చెసబుల్ మాస్టర్స్‌లో సెమీస్ చేరిన అర్జున్.. తాజాగా చెస్ డాట్ కామ్ క్లాసిక్‌లో ప్లేఆఫ్సకు చేరి వరల్డ్‌కప అర్హతకు కావాల్సిన పాయింట్లను దక్కించుకొన్నాడు. ఈ టోర్నీకి ఇప్పటికే కార్ల్‌సన్, నెపోమ్నియాచి, నకమురలాంటి స్టార్లు ఎంపికయ్యారు.


నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక

### కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్. 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండిరగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. దీని బట్టి చూస్తే, కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకోవడం కాయం.







## హరిహర వీరమల్లు నుంచి మరో పాట

### అసుర హననం అంటూ..పవర్‌ఫుల్ సాంగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు. అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కోక్కటి గూస్ బంప్స తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.



## జూన్ 5న కమలహాసన్ థగ్‌లైఫ్ విడుదల

### ఆగస్ట్‌లో ఓటిటిలోకి అంటూ అప్పడే ప్రచారం

కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హీరో మాత్రమే కాదు నిర్మాత కూడా. ప్రొడక్షన్ హౌస్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్, దర్శకుడు మణిరత్నానికి చెందిన మద్రాస్ టాకీస్, ఉదయనిధి స్టాలిన్‌కు రెడ్ఫ జెయింట్ ఫిలింస్ మీద సినిమా రూపొందింది. ఇక.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రాగా. ఈ చిత్రం జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ గురించి కమల్ హాసన్ క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా ఓ మీడియాతో ముచ్చటించగా.. ఓటీటీలోకి ఎప్పుడు వస్తుంది? అంటే.. 'ఆగస్టు వరకు వెయిట్ చేయాలి. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత మాత్రమే మా సినిమా ఓటీటీ లోకి వస్తుంది' అని కమల్ హాసన్ స్పష్టం చేశారు. కాగా ఈ 'థగ్ లైఫ్' ఓటీటీ హక్కులను ఇంటర్నేషనల్ ఎ÷-లాట్‌ఫార్మ్ నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకోగా. తమిళం తో పాటు తెలుగు, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారట.




## అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు

### విడుదల ప్లాన్ జూలైకి వాయిదా

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉ ందన్నమాట. అందుకే అప్పడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట. మరి జూలై రెండో వారంలో అయిన 'ఘాటీ' కి సోలో రిలీజ్ దక్కే అవకాశం ఉందంటారా..?

## కవర్ పేజ్‌పై శ్రీలీల కవ్వింపులు

తెలుగు సినిమా ఇండస్ట్రీలో 'పెళ్లి సందడి' సినిమాతో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగు మూలాలు ఉన్న తెలుగు అమ్మాయి కావడంతో శ్రీలీలకు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు రాకపోవచ్చు అని అంతా అనుకున్నారు. కానీ శ్రీలీల తెలుగు అమ్మాయి అయినప్పటికీ పుట్టి పెరిగింది ఎక్కువ శాతం బయట రాష్ట్రాల్లో కనుక లక్కీగా ఆమెకు తెలుగు అమ్మాయి అనే ముద్ర పడలేదు. దాంతో టాలీవుడ్‌లో టాప్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కుతున్నాయి. గత ఏడాది ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా నిరాశ పరచినా శ్రీలీలకు క్రేజ్ పెరిగింది. ధమాకా విజయంతో శ్రీలీల చాలా సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఏకంగా అర డజను సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికి ఇప్పుడు కూడా శ్రీలీల చేతిలో ఏకంగా మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ఇటీవల కోలీవుడ్ నుంచి కూడా ఆఫర్‌ను సొంతం చేసుకుంది. సినిమాలతో చాలా బిజీగా ఉండే శ్రీలీల మోడలింగ్ పై ఆసక్తితో ఫోటో షూట్స్‌తో సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్‌కి ఫుల్ కిక్ ఇస్తూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ ఎల్లి కవర్ పేజ్ పై ఎక్కింది. ఎల్లి మే 2025 ఎడిషన్ కవర్ పేజీ పై శ్రీలీల చాలా అందంగా కనిపిస్తుంది. కవర్ కి అందం తెచ్చిందని, ఎంతో మంది హీరోయిన్స్ కవర్ ఫోజ్‌లు ఇచ్చినా శ్రీలీల ఫోటోలు చాలా స్పెషల్ అన్నట్లుగా టాక్ వినిపిస్తుంది.



## అవకాశాలు రాకుండా తొక్కేశారు

### దర్శకుడు త్రివిక్రమ్‌పై పూనమ్ విమర్శలు

ఒకప్పటి పాపులర్ నటి పూనమ్ కౌర్ ఇటీవల వివాదాలతో వార్తలలో నిలుస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌లని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికర కామెంట్స్ చేస్తూ ఉంటుంది. గతంలో త్రివిక్రమ్‌పై పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్ చేయగా, ఇప్పుడు దానిపై మరోసారి స్పందించి వార్తలలో నిలిచింది .నేను గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మెయిల్ ద్వారా కంప్లైంట్ చేశాను. ఝాన్సీ గారితో మాట్లాడాను, కాని తర్వాత ఆమెని కలవలేకపోయిను. ఆమె బిజీగా ఉన్నారని, డిస్టర్బ్ చేయోద్దని చెప్పారు. అందుకే కలవలేకపోయాను. నేను త్రివిక్రమ్ శ్రీనివాస్ మీద కంప్లైంట్ చేశాను. రాజకీయ అండదండలతో ఎవరైతే తప్పించుకుంటున్నారో అతడి మీద ఫిర్యాదు చేశాను.. మెయిల్ చేసినట్టుగానే ఉమెన్ టీంతో నేను మాట్లాడతాను.. థాంక్యూ అని పూనమ్ పోస్ట్ వేసింది. తన వద్ద ఆధారాలు ఉ న్నాయంటూ ఝాన్సీతో చాట్ చేసిన స్క్రీన్ షాట్లను కూడా ఆమె బయటపెట్టారు. ఈ క్రమంలో మరోసారి వీరి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుని పూనమ్ కలవగా, అందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అయింది. ఆ ఫొటో చూసి త్రివిక్రమ్‌తో సమస్య సమసిపోయిందని , అందుకే కూటమి ప్రభుత్వంలో పవన్ ఉన్నా కూడా చంద్రబాబుని కలిసింది అని అంతా అనుకున్నారు. కాని ఇప్పుడు ఆమె పోస్ట్‌లు చర్చనీయాంశంగా మారాయి. మలయాళ ఇండస్ట్రీ, మీటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న టైంలోనే పూనమ్ కౌర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా అవకాశాల పేరుతో తనను ఛీట్ చేశారని.. ఇండస్ట్రీలో ఎదగకుండా తొక్కేశారని పూనమ్ పెద్ద ఎత్తునే విమర్శలు చేసింది. మాలో కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. అయితే దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజకీయంగా తనని ఇబ్బందికి గురి చేశారని, అందుకే అప్పట్లో వదిలేశానని చెప్పింది.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# ప్రభుత్వ పాఠశాలలో చదవడం నేరమా...

- పాఠాలు నేర్వరు.....పనులు చేయరు
- కోట్లల్లో నిధులు వచ్చి ఏడాది పైగా పూర్తి
- ముందుకు సాగని మన ఊరు మన బడి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులినాగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన ఊరు మనబడిలో భాగంగా అదనపు తరగతి గదులు డైనింగ్ హాల్ నిర్మాణ పనులు రూ" 94 లక్షలు నిధులు





మంజూరయ్యాయి.. గుత్తదారు. కొత్త భవన నిర్మాణాలకు పిల్లర్లు వేసి వదిలేశారు. పనులు సాగడం లేదు విద్యార్థులు గదులు సరిపోలేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థినీ విద్యార్థులు అదనపు గదులు లేక.. చాలా ఇబ్బందులు పడుతున్నప్పటికీ... అధికారుల తప్పిదం వలన ప్రధానోపాధ్యాయులు టీచర్స్ ఉన్న గదులలోనే.. పాటలు నేర్పించడం జరుగుతుంది.. అలాగే తరగతి గదిని వంటగది లేకపోవడంతో... వంటగది కోసం ప్రత్యేకంగా వాడడం జరుగుతుంది. మరియు టాయిలెట్స్ కరెక్టుగా లేకపోవడంతో... విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.... ఏకంగా ఒక క్లాస్ రూమ్ ని పూర్తిగా నేలమట్టం చేసి కొత్తగా నిర్మించాలనుకున్నారు... ఉన్నదానికే దిక్కు లేదంటే.... కొత్త దానికి శ్రీకారం చుట్టారు.... మహేశ్వరం నియోజకవర్గానికి... తొలి గడపగా చెప్పుకునే... నాగారం గ్రామం... ప్రభుత్వ పాఠశాల విధానం.. చూస్తే అర్థమవుతుంది ఇక్కడ ఎవరి తప్పిదం... పాలకులదా.... కాంట్రాక్టర్ కదా... ఎవరి నిర్లక్ష్యమైన సరే ఎదుర్కొనే సమస్య మాత్రం విద్యార్థిని విద్యార్థులు మాత్రమే ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి... నాగారం ప్రభుత్వ పాఠశాల ని పట్టించుకోవాలని చెప్పేసి గ్రామస్తులు వేడుకుంటున్నారు గ్రామస్తులకు విజ్ఞప్తి.... గ్రామంలో చాలామంది నాయకులు ఉన్నారు... శ్రీరామనవమి వస్తుంది అంటే... అందరూ ఒకే చోట కూర్చొని.... దేవాలయాన్ని ఎంత అంగరంగ వైభవంగా... చేస్తున్నారో... అందరికీ తెలిసిన విషయమే.. కానీ అదే దేవాలయం లాంటి స్కూల్ ఎంతోమంది విద్యార్థి




విద్యార్థులను... ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్లాయి అటువంటి.. ప్రభుత్వ పాఠశాలల పైన కూడా... తమ వంతు సహాయం చేయవలసిందిగా గ్రామస్తులకు అధికారులకు నాయకులకు విజ్ఞప్తి

# ముదిరాజ్ ల అభినందన సభను విజయవంతం చేయండి

**నేటి సాక్షి, నారాయణపేట , మే 21 :**నారాయణపేట జిల్లాలో ఈ నెల 27 న జిల్లా కేంద్రంలో ముదిరాజ్ విద్యార్థులకు,ఉద్యోగులకు మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మెపా నారాయణపేట జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ నాయుడు ముదిరాజ్ , ముదిరాజ్ పట్టణం అధ్యక్షుడు బాపన్ గేరి వెంకటయ్యా ముదిరాజ్ , మత్స్య పారిశ్రామిక సహకారసంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్ ముదిరాజ్, మెపా లీగల్ అడ్వైజర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ , ఉపాధ్యక్షుడు గోవింద్ రాజు ముదిరాజ్ , గౌరవ అధ్యక్షులు జూల్ వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కావలి రాజు ముదిరాజ్, సలహా దారుడు మరాఠి నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ...ఈనెల 27 నాడు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే అభినందన సభ లో 240 మంది 10 వ తరగతి,ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అలాగే ఇటీవల ఉద్యోగాలు సాధించిన 60 మంది ఉద్యోగులకు ముదిరాజ్ పెద్దలచే సన్మానం, సత్కారం




చేయబడునని అన్నారు. ముదిరాజ్ పరంగా విద్యా పరంగా చదువపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ద్వారా ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉన్నత విద్య పై ప్రొఫేసర్ మురళీ మనోహర్ తో అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ముదిరాజ్ ల సమక్షంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ లు పాల్గొని విజయవంతం చేయాలని ఈ ప్రేస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. విద్య ఉద్యోగ సాధికారత కోసం ముదిరాజ్ యువకులకు ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అధిక సంఖ్యలో జిల్లా ముదిరాజ్ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రాజీవ్ గాంధీ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు

### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్.కేశవ్

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** నవ భారత నిర్మాత, భారతరత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ సర్కిల్ నందు ఆయన విగ్రహాన్నికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులని, దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు.. వారి స్ఫూర్తిగా నేడు తెలంగాణ రాష్ట్రములో సిఎం రేవంత్ రెడ్డి.. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో అభివృద్ధి జరుగుతుందని,ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, నిరుద్యోగ యువతకు యువ



వికాసం, ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సర్వీసు,రైతు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,భాస్కర్ యాదవ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డి. ఆర్.శ్రీధర్,ఖాలీం, పటేల్ శ్రీనివాసులు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కరాటే సత్యం, దడవాయి నర్సింహులు, జనార్ధన్ రెడ్డి, తిమోతి, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,కౌసర్ బేగ్, సతీష్, కీఫాయిత్, చేపల చిన్న, ఇలియాస్, మనోజ్, కృష్ణమూర్తి, జంగం శేఖరయ్య, నారాయణ లక్ష్మణ్, తిమ్మప్ప తదితరులు ఉన్నారు

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన 43 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- మా గవర్నమెంట్ ఏర్పడ్డ 100 రోజుల్లోనే ఇస్తామన్న తులం బంగారం, మహిళలకు 2 వేల 500, కచ్చితంగా ఇవ్వాల్సిందే అన్నారు అన్నారు.. అలాగే కేసీఆర్ కిట్టు తరహా కిట్టు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చెక్కులు అందుకుంటున్న సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులు, ప్రింట్ మరియు ఎలోక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



# విద్యాశాఖలో సమూల మార్పులకు సీఎం శ్రీకారం




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** ప్రీప్రైమరీ ఏర్పాటుపై కసరత్తు - నోట్ బుక్స్ రాష్ట్రవ్యాప్తంగా 41,628 స్కూళ్లలో 60 లక్షల మంది విద్యార్థులకు లబ్ధిస్కూళ్ల రిపేర్లు - అన్ని బడులకు 11వేల మంది కొత్త టీచర్లు టీచింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులకు ట్రైనింగ్ వచ్చేనెల 6 నుంచి 19వరకు మహిళాసంఘాలతో బడిబాటఇప్పటికే ఫ్రీగా బుక్స్, మిడ్ డే మిల్స్, యూనిఫామ్స్, వర్క్ బుక్స్ గత 10ఏళ్లు



ప్రభుత్వ బడులను పట్టించుకోని బీఆర్ఎస్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాశాఖలో కీలక మార్పులు.సర్కార్ బడులతోనే ఉన్నత విద్యాప్రమాణాలు- రండి చదవండి.లీడ్ ఇండియా - కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్కిల్స్ డెవలప్ మెంట్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**నేటి సాక్షి, మునగాల :** దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, దివంగత రాజీవ్గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మునగాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఇదా రావు ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల కోసం సేవలందించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్ , చింతకాయల నాగరాజు, శీను, విజయ్ కుమార్ , మధు శర్మ, శీను, కిషోర్ , తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మలకు సారె సమర్పించిన చెవిరెడ్డి లక్ష్మీ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రాపురం మండలంలోని నెన్నూరు, రాయలచెరువుపేట గ్రామాల్లో గంగమ్మ జాతరకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామ దేవత నడివీధి గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి ఏటా గ్రామాల్లో జరిగే గంగమ్మ జాతరకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలతో కూడిన సారెను అందించడం ఆనవాయితీ. ఈ మేరకు రాయలచెరువు గ్రామస్తుల ఆహ్వానం మేరకు సారెను సమర్పించారు ముందుగా గ్రామ శివార్లకు చేరుకున్న చెవిరెడ్డి లక్ష్మీకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి , రాయలు చెరువు పంచాయతీ సర్పంచ్ మాదాసు మురగయ్య , పంచాయతీ కన్వీనర్ మధు రెడ్డి , సెంథిల్ కుమార్,నాయకులు దేవరాజులు, మాతయ్య, కోదండ రెడ్డి, కుప్పుస్వామి, వెంకటేష్ కార్యకర్తలు, గ్రామపెద్దలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నడివీధిలో కొలువు దీర్చిన గంగమ్మలను దర్శనం చేసుకున్న చెవిరెడ్డి లక్ష్మీ హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## జిన్నారం తహసిల్దారుగా దేవదాసు

**నేటి సాక్షి జిన్నారం :** జిన్నారం తహసీల్దారుగా దేవదాసు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన తహసిల్దార్ బిక్షపతి హైదరాబాద్ కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన దేవదాసు రెవెన్యూ సిబ్బందితో మాట్లాడి కార్యాలయానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం దేవదాసు మాట్లాడుతూ జిన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ భూమిని పరిరక్షించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

## రాజీవ్ గాంధీ వర్ధంతి



**నేటి సాక్షి, నారాయణపేట, మే 21 :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ పేట జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య అన్నారు. నారంపేట నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. మండల నాయకులు, మరికల్ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కిందని ఆయన తెలిపారు. అనంతరం కార్యకర్తల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ అమరహై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, నరహరి, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్, కేటీఆర్, ఆంజనేయులు, గాజుల మహమ్మద్, బొంత మొగులయ్య, గొల్ల రాజు, అల్లా బకాష్, జయసింహారెడ్డి, పెంట మీది రాఘవేంద్ర, టైసన్ రఘు,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామ పంచాయతీలో మండల పరిషత్ 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో అభివృద్ధి పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామినేటి కేశువులు, ఎంపీపీ మూలం చంద్ర మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాధవ్ రెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ,ఎంపీడీఓ కె. రామచంద్ర పాల్గొన్నారు.గ్రామంలోని రాములవారి గుడి నుండి గుణవతి ఇంది వరకు మురుగునీటి కాలువ నిర్మాణానికి రూ. 1.85 లక్షల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. మునస్వామి ఇంటి నుండి షాపింగ్ కాంప్లెక్స్ వరకు కాలువపై కవర్ స్లాబ్ నిర్మాణానికి రూ. 3.40 లక్షలు మంజూరు అయ్యాయి. గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించేందుకు 2000 లీటర్ల సామర్థ్యం గల ఆర్.ఓ ప్లాంట్ నిర్మాణానికి రూ. 4.60 లక్షలు ఖర్చుచేస్తున్నారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామస్తులకు మౌలిక సదుపాయాలు మెరుగవుతాయని అధికారులు పేర్కొన్నారు.

# అమృత్ స్టేషన్‌గా సూళ్లూరుపేట

## అభివృద్ధికి ప్రతీక తిరుపతి ఎంపీ గురుమూర్తి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి పార్లమెంటు పరిధీలోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ను సర్వాంగ సుందరంగా, అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దారు. రైల్వే సేవలను, మౌలిక వసతులను ఆధునీకరించడం లో బాగంగా సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ని కూడా అమృత్ స్టేషన్ గా ఎంపిక చేశారు. దేశ వ్యాప్తంగా అమృత్ స్టేషన్ లని జాతికి అంకితమివ్వడంలో బాగంగా సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ని కూడా మే 22వ తేదీన గౌరవ ప్రధానమంత్రి మోడీ గారు జాతికి అంకితమివ్వనున్నారు. ఈ సందర్భంగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గారి ఆదేశాలతో సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ అబివృద్ధి, మౌలిక వసతుల కోసం పలుమార్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిశానని గుర్తు చేశారు. సూళ్లూరుపేట అమృత్ స్టేషన్ కూడా జాతికి అంకితమివ్వనున్న నేపద్యంలో తనను ఆహ్వానించారని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజల తరపున గౌరవ ప్రధానమంత్రి మోడి గారికి, కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ బంకులను తొలగించే ధైర్యం కమిషనర్ కుందా ?

## సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నిరుపేదలైనా వీధి వ్యాపారులపై కార్పొరేషన్ అధికారులు తమ ప్రతాపం చూపించడం సరైనది కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారం చేసుకునే వారి పొట్టకొట్టడం కాదు కార్పొరేషన్ పరిధిలో అక్రమ బంకులను తొలగించే దమ్ము ధైర్యం కమిషనర్ కి ఉందా అని ప్రశ్నించారు.బొంతాలమ్మ గుడి వద్ద అక్రమ తొలగింపు, ఏఐటీయూసీ నాయకుల పట్ల టౌన్ ప్లానింగ్ అధికారుల మొండి వైఖరికి నిరసనగా బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతాని రాధాకృష్ణ పాల్గొన్నారు. మంగళవారం ఉదయం తిరుపతి నగరంలోని బొంతాలమ్మగుడికి ఇరువైపులా ఫుట్పాత్పై చిన్న చిన్న దుకాణాలను నిర్వహించే వారిపై ఇష్టారాజ్యంగా జులుం ప్రదర్శించారని, వారికి ప్రత్యామ్నాయ స్థలం చూపించకుండా జేసీబీలతో షాపులను తొలగించడం సరైన పద్ధతి కాదన్నాన్నారు. బాధితులు కాళ్లావేళ్లా పడినా ఏమాత్రం పట్టించుకోకుండా పోలీసుల సాయంతో వీధి వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఈ అక్రమ తొలగింపును అడ్డుకున్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ను అక్రమంగా అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు.తిరుపతి నగరంలో కూటమి ప్రభుత్వం నాయకులు విచ్చల విడిగా వీధి వ్యాపారుల నుండి లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తుంటే నిఘా వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, కార్పొరేషన్ అధికారులు గుర్రాలకు పళ్ళు తోముతున్నార అని ఏద్దేవా చేశారు. నగరంలో జనసేన నాయకులు దందాలు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే తెలిసి తెలియనట్లు ఉన్నారు అని అంటే ఇవన్నీ ఆయన కనుసైగల్లోనే జరుగుతున్నట్లుగా భావించాలి.టౌన్ ప్లానింగ్ అధికారులు బాలాజీ, మూర్తి ల సహకారంతో వీధి వ్యాపారులను ఒక ప్రాంతంలో ఖాళీ చేయించి అదే ప్రాంతంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో షాపులు పెట్టించి వారి నుండి లక్షలాది రూపాయలు వసూలు చేయడం ఎంతవరకు సబమని అన్నారు. శ్రీనివాసం, విష్ణు నివాసం, రైల్వే స్టేషన్ ఏరియా, ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో వీధి వ్యాపారుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఘనత జనసేన పార్టీదే నని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో కూటమి ప్రభుత్వ నాయకులకు ఒకలాగా, ప్రజలకు ఇంకొకలాగా సహాయ సహకారాలు అందిస్తున్న స్థానిక కార్పొరేషన్ కమిషనర్ గారి వైఖరి మారాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఎర్రజెండా నాయకత్వన్న అన్ని సంఘాలను కలుపుకొని కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులకు బుద్ధి వచ్చేలా చర్యలు తప్పవని హెచ్చరించారు. వీధి వ్యాపారుల పట్ల అధికారుల నిర్లక్ష్యం మొండి వైఖరిగా ఈరోజు జరిగినటువంటి ధర్నాకు సిపిఎం నాయకులు సుబ్రహ్మణ్యం,బుజ్జి,సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు కేవై రాజా ఎమ్ డి రవి, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్,వై. యస్. మణి, ఎన్ శివ, వెంకటేష్, సురేష్,మహేంద్ర, రైల్వే బాల,ప్రమీల, శ్రీనివాసులు, బాలాజీ, సుధాకర్, రమేష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డికి శుభాకాంక్షలు

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) చైర్మన్ గా నియమితులైన డాలర్ దివాకర్ రెడ్డికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుభాకాంక్షలు తెలియజేశారు.చంద్రగిరి నియోజకవర్గం, పెరుమాళ్ళపల్లెకు చెందిన డాలర్ దివాకర్ రెడ్డిని తుడా చైర్మన్ గా నియమిస్తూ... ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో బుధవారం తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన డాలర్ దివాకర్ రెడ్డినిఆయన స్వగ్రామం పెరుమాళ్ళ పల్లెల్లోని డాలర్ నివాసంలో పుష్పగుచ్చాలందించి.., అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట తిరుపతి తెలుగు దేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఉన్నారు

# అప్పు చెల్లించలేదని ఇంటికి తాళం



**నేటి సాక్షి, కోటపల్లి :**కోటపల్లి మండల కేంద్రం క్వార్టర్స్ కాలనీ కి చెందిన కొప్పర్తి శ్రీనివాస్ తన అవసరం నిమిత్తం బెడ్డల పెంటక్క వద్ద యాభై వేల రూపాయలు మూడు రూపాయల చొప్పున వడ్డీకి తీసుకొని నెల నెల వడ్డీ చెల్లిస్తున్నారు.అయితే ఉన్న పళంగా డబ్బులు మొత్తం చెల్లించాలని కుటుంబ సభ్యులందరిని బయటికి వెళ్లగొట్టి తాళం దౌర్జన్యంగా తాళం వేశారని శ్రీనివాస్ ఆరోపించారు. ఇంట్లోంచి బయటికి వెళ్లగొట్టిన వారిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# 106వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**నేటి సాక్షి, జిన్నారం :**గుమ్మడిదల మండలంలోని ప్యారానగర్, నల్లవల్లి పరిధిలో డంప్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 106వ రోజుకు చేరుకున్నాయి. డంప్ యార్డు ఏర్పాటుతో పచ్చని పంటలు నష్టపోతాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల గోసను ఇకనైనా ప్రభుత్వం పట్టించుకోని డంప్ యార్డును శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీల ముగింపు వేడుకల్లో ప్రభుత్వ విప్



**నేటి సాక్షి -మేడిపెల్లి దుమాల అనీల్ మే 21 :** మేడిపల్లి మండలం కా గ్రామంలో కాచారం క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి క్రీడాకారులకు బహుమతులు అందజేశారు...

# గ్రంథాలయాన్ని పరిశీలించిన పేట జిల్లా చైర్మన్



**నేటి సాక్షి, నారాయణపేట మే 21 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో ఉన్న గ్రామీణ గ్రంథాలయాన్ని బుధవారం నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రంథాలలో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. మరికల్ గ్రామీణ గ్రంథాలయం అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఆగ్రో రైతు సేవ కేంద్రంలో సబ్సిడీపై జిలుగా విత్తనాల పంపిణీ

## జిలుగా విత్తనాలు 250 బస్తాలు వచ్చాయి.

**నేటి సాక్షి, నారాయణపేట, మే 21 :** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో బుధవారం రైతులకు 50% సబ్సిడీపై చిలుగా విత్తనాలను వై. వెంకట్రామారెడ్డి, మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి రహిమాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మొదటి విడతగా మరికల్ కు 250 బస్తాలు జీలుగా రావడం జరిగిందని ఏవో రెహమాన్ వివరించారు. 30 కేజీల బస్తా 50 శాతం సబ్సిడీ పోను రూ, 2140 రైతులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏవో పరశురాం, మరికల్ ఆగ్రో రైతు సేవా కేంద్రం విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కృష్ణయ్య ఆనంద్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, హరీష్ కుమార్, ఆంజనేయులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎరుకలి కులస్తులకు 100% సబ్సిడీ రుణ సౌకర్యం కల్పించాలి

## ఎరుకల సంఘం పేట జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహా

**నేటి సాక్షి,నారాయణపేట, మే 21 :** నారాయణపేట పట్టణంలో అంబేద్కర్ భవన్లో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై పాతపల్లి నరసింహ జిల్లా సమస్యలపై సమావేశానికి అధ్యక్షత వహిస్తూ నారాయణపేట జిల్లాలో సమస్యలపై చర్చిస్తూ ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 12 మండలాలు 5 వెయ్యిల ఎరకల కుటుంబాలు పందులపై ఆధారపడి జీవిస్తున్న రూ గతంలో ప్రతి మండలాల్లో పందుల సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది మాకు ప్రతి సొసైటీకి 100% సబ్సిడీ లోన్స్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఎంపీటీసీలు ఎన్నికల్లో ఎరుకల సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అర్హులైన ఇల్లు లేని నిరుపేద ఆదివాసీ ఎలకల కుటుంబాలను గుర్తించి ప్రభుత్వము ఇల్లు స్థలం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్లో ప్రవేశానికి నిర్వహించే డ్రిప్ సిస్టంలో ఎస్టి ఎరుకల వర్గానికి కేటాయించి సీట్లలో మొదటి ప్రాధాన్యత నిరుపేద ఆదివాసి ఎరుకల విద్యార్థులకు కల్పించి సీట్ల సంఖ్యను పెంచాలి నారాయణపేట పట్టణంలో ఆదివాసి ఎరుకల ఆరాధ దైవమైన ఏకలవ్య విగ్రహానికి స్థలం కేటాయిస్తూ విగ్రహం ఏర్పాటు చేయాలని నారాయణపేట పట్టణంలో ఏకలవ్య భవనం ఏర్పాటుపై స్థలం కేటాయిస్తూ భవనం నిర్మించుకోవాలని ఈ యొక్క సమావేశంలో అధ్యక్ష తీర్మానం చేస్తూ గత ప్రభుత్వంలో నారాయణపేట జిల్లా లో ఎరుకల కుటుంబాలకు ఆదుకోలేదు ఆదివాసి ఎరుకల సంఘం నారాయణపేట జిల్లాలో వ్యాప్తంగా సమస్యలపై మాట్లాడుతూ ఇంద్రమ్మ రాజంలో మన కుటుంబాలు తీసుకోవాలని ఈ డిమాండ్లపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ఈ యొక్క సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ ముఖ్య సలహాదారులు రాములు ఉపాధ్యక్షులు అశోక్ సహకార్యదర్శి రవి కుమార్ కురుమయ్య బసప్ప తదితరులు పాల్గొన్నారు.



# దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు, భారత మాజీ ప్రధాని, భారత రత్న, స్వర్గీయ రాజీవ్ గాంధీఅని మిర్యాలగూడ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 34వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ భవన్ మరియు రాజీవ్ చౌక్ నందు వారి విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూల మాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహా నేత రాజీవ్ గాంధీ అని వారి సేవలను కొనియాడారు. వారి వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించుకుంటాం అని తెలిపారు. ఆ మహానేత వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి, వారిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, జడ్పీటీసీ లు, కౌన్సిలర్స్, ఇంచార్జ్ లు, గ్రామ శాఖ, మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యూ ఐ, కిసాన్ సెల్, ఐఎన్ టియూసి నాయకులు మరియు కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# మల్సూర్ ఆశయాలను సాధించాలి-మాజీ ఎమ్మెల్యే జూలకంటి

## సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం మండల నాయకులు షేక్ మల్సూర్ ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో షేక్ మల్సూర్ సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చివరి శ్వాస వరకు ఎర్రజెండా పట్టుకుని పేద ప్రజల సమస్యల కోసం ఉద్యమాలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. గ్రామంలో నిత్యం పేదల పక్షాన నిలిచారని చెప్పారు. సిపిఎం పార్టీ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన చేసిన ఉద్యమాలను స్ఫూర్తిగా చేసుకుని నేటి యువతరం పేదల పక్షాన ఉద్యమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, అయూబ్, మాజీ సర్పంచ్.లు నాగుల్ హుస్సేన్, శ్రీనివాస్, నాయకులు మన్మథ రెడ్డి, బొంగరాల హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మొక్కలు నాటాలి

## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**నేటి సాక్షి,నారాయణపేట, మే 21 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణంలో ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హరితహరం-2025 సమీక్ష సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి గారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ, మన ఊరు - మన పచ్చదనం పరిశుభ్రతలో బాగంగా ప్రతి పౌరుడు ఒక మొక్కను నాటి, సంరక్షించుకోవాలి అని అన్నారు. తద్వారా సకాలంలో వర్షాలు పడతాయని అందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కొంత పరిధి వరకు బాధ్యతగా తీసుకొని మొక్కలను సంరక్షించుకోవలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఎవరన్నా నరకడం, కాల్చడం వంటివి చేస్తే వారిపై కఠినంగా వ్యవహరించాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి గారు, అటవీ శాఖ అధికారులు, ఎంపిడిఓలు మరియు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



**నేటి సాక్షి, నారాయణపేట, మే 21 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలోని కర్మనూరు గ్రామంలో ప్రభుత్వ ఇందిరమ్మ మంజూరైన లబ్ధిదారుల స్థలాలను బుధవారం మరికల్ మండలం పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. కన్మనూరు గ్రామానికి 2 రెండవ లిస్టు కింద 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు ఆయన వివరించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



**నేటి సాక్షి,వేమనపల్లి :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ షాబిర్ అలీ అన్నారు.నీల్వాయిలో దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళు లర్పించారు.అనంతరం కార్యకర్తల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ అమరహై అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాలి మధు, పూర్ణచంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, చెన్నూర్ పురుషోత్తం, రమేష్, వినోద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొన్న పోలేపల్లి నాగలక్ష్మి



**నేటి సాక్షి / ఉమ్మడి వరంగల్ :** గత నెల ఏప్రిల్ 30 నుండి మే 3 వరకు నెల్లూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ లో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ మహిళా జట్టు పాల్గొనడం జరిగింది. ఈ జట్టులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ లోని దేవన్నపేట కు చెందిన పోలేపల్లి నాగలక్ష్మి, తండ్రి (పోలేపల్లి రాజు) పాల్గొని మంచి ప్రతిభ కనబరచినందుకు మరియు వారి తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు గ్రామ పెద్దలు క్రీడాకారిణి నాగలక్ష్మిని మరియు కోచ్ నీ అభినందించి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడలలో పాల్గొని మంచి విజయాలను సాధించాలన్నారు. వీరిలో పంజాల భూపాల్ గౌడ్, అయ్యాల సాంబరెడ్డి, రాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల్ జిల్లాలో విషాదం...



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లా మనగులి సమీపంలో 21.05.25 తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో కారు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో సంభవించిన ప్రమాదం ఈ ఘటనలో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన టి. భాస్కర్, ఆయన భార్య పవిత్ర, అభిరామ్, జ్యోత్స్నతో పాటు కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందగా భాస్కర్ పదేళ్ల కొడుకు ప్రవీణ్ తీవ్రగాయాలు కాగా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.భాస్కర్ పట్టణంలోని కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తు వారి కుటుంబ సభ్యులతో గద్వాల్ బీసీ కాలనీలో నివసిస్తున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
22 మే 2025


# మల్టీ పర్పస్ సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్

## ఎమ్మెల్యే బిఎల్ఆర్




**నేటిసాక్షి, మిర్యాలగూడ రూరల్ :** మండల పరిధిలోని యాద్గర్ పల్లి గ్రామంలో బుధవారం పారిశుధ్య, తడి చెత్త %ఁ% పొడి చెత్త సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మరియు వర్మీ కంపోస్ట్ తయారీ పై మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మరియు మల్టీ పర్పస్ సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సర్వీస్ చేసిన పలువురు మల్టీ పర్పస్ సిబ్బందిని సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు మల్టీపర్పస్ వర్కర్లు అందరు బాగా కష్టపడి పనిచేస్తున్నారని ఇంకా మెరుగైన సేవలు చేయాలని, ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త సేకరించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సుందరంగా తీర్చిదిద్దాలని, గ్రామ పంచాయతీలలో వర్మి కంపోస్ట్ తయారు చేయడం, దాన్ని రైతులకు ఇతరులకు అమ్మడం వల్ల గ్రామపంచాయతీకి ఆర్థికంగా డబ్బు సమకూరుతుందని అన్నారు. మల్టీపర్పస్ వర్కర్ల అందరికీ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం జీతం ఇవ్వనున్నది. ఇకనుండి మీరెవరు కూడా జీతాలు సకాలంలో రావడంలేదని భయపడాల్సిన పనిలేదని గ్రామపంచాయతీలో పనిచేసే మల్టీ పర్పస్ సిబ్బంది అందరికీ హెల్త్ & లైఫ్ ఇన్సూరెన్స్ 470 రూపాయలకు ప్రతీ సంవత్సరం తన సొంత డబ్బుతో బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ చేయించి, ప్రతీ సంవత్సరం రెనివల్ చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ బి ఓ, ఎంపీడీఓ లు , గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ సిబ్బంది. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు

- పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బన్స్ అమలు
- పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్
- జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి,నారాయణపేట, మే 21 :** మే 22 నుండి 29 వరకు నారాయణపేట జిల్లా పరిధిలోని 11 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బన్స్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**నేటి సాక్షి / ఉమ్మడి వరంగల్ :** రాజీవ్ వికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మండల అభివృద్ధి అధికారుల తో రాజీవ్ యువ వికాసం, ఉపాధి హామీ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని క్యాటగిరి వైజ్ గా, రిజర్వేషన్ నిష్పత్తిని అనుసరించి జూన్ 24 వరకు మండల స్థాయి కమిటీలతో ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి జిల్లా స్థాయికి లబ్ధిదారులు జాబితాను అందించాలని ఆమె తెలిపారు జిల్లాలో 10565 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు 50 వేల లోపు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను మండల స్థాయి కమిటీలచే ఎంపిక పూర్తి చేసి మే 24 వరకు తుది జాబితాను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న దరఖాస్తులు, అర్హులైన జాబితాను కూడా పూర్తిచేసి జూన్ రెండు నాటికి లబ్ధిదారుల కు మంజూరు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు ఇందుకు గాను పూర్తి స్థాయిలో అధికారులు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ ను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా లక్ష్యంగా ఎంచుకున్న 7675 పని దినాలకు గాను ఇప్పటి వరకు 3645 పని దినాలు పూర్తి చేయడం జరిగిందని రుతు పవనాలు ముందే వచ్చే అవకాశం ఉన్నందున జూన్ 15 నాటికి లక్ష్యాన్ని అధిగమించి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణం మరియు కిచెన్ షెడ్లు పనులు కూడా పూర్తి చేయాలని కిచెన్ షెడ్లలోని వ్యర్థ పదార్థాలు వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో గ్రేటర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్డిఓ మేన శ్రీను, పిడి హౌసింగ్ రవీందర్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఎల్డిఎం శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నేటిసాక్షి, నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణాన్ని వేగవంతం చేసి, లబ్ధిదారులు వర్షాకాలంలోపు గృహప్రవేశం చేసేలా సబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె కనగల్ మండలం తేలకంటి గూడెంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా, ఈ సంవత్సరం జనవరి 26న కనగల్ మండలం, తేలకంటి గూడెంలోని ఇండ్లు లేని 107 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారీ. ఇందులో 71 ఇండ్లు గ్రౌండ్ కాగా, ప్రస్తుతం 48 ఇండ్లు బేస్మెంట్ స్థాయిలో, రెండు రూఫ్ స్థాయిలో ఉన్నాయి. 44 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్ వరకు బిల్లుల చెల్లింపులు చేసినట్లు తెలిపారు. ఇండ్లను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మంజూరైన అన్ని ఇండ్ల నిర్మాణాలన్నింటిని వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ, సంవత్సరాలనుండి గుడిసెల్లో జీవిస్తున్న తమకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాకుండా, ఇంత త్వరగా ఇండ్లు కట్టించి ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందుకుగాను వారు రాష్ట్ర ప్రభుత్వానికి ,జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, తదితరులు ఉన్నారు.

## గుడుంబా పట్టివేత



**నేటి సాక్షి, మెట్ పల్లి :** మండలంలోని ఆత్మనగర్ శివారులో గుడుంబా పట్టుకున్నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులో గుడుంబా తయారు చేస్తున్నట్లు సమాచారం రాగ దాడి చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. దాడిలో పది లీటర్ల గుడుంబా పదిహేను వందల లీటర్లు బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. నిందితులు పరారిలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు విశాల్, ప్రణయ్ పాల్గొన్నారు.

## ఏలుమలై రెడ్డి దశదిన కర్మక్రియల్లో చెవిరెడ్డి లక్ష్మీ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుచానూరు పంచాయతీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ నరేష్ రెడ్డిల తండ్రి ఏలుమలై రెడ్డి ఇటీవల మరణించారు. బుధవారం తిరుచానూరులో జరిగిన దశదిన కర్మక్రియలకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి భార్య చెవిరెడ్డి లక్ష్మీ హాజరయ్యారు. ఏలుమలైరెడ్డి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంజలి ఘటించిన వారిలో చెవిరెడ్డి లక్ష్మీతో పాటు తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డిలు వున్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన...



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల ) :** రామచంద్రపురం మండలం కట్టకింద వెంకటాపురం గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ 10 రోజుల క్రితం బస్సు ప్రమాదంలో గాయపడ్డారు. మండల నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీ సతీమణి సుధా రెడ్డి వెంకటాపురం స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. బస్సు ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు దైర్యం ఉండాలని తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

## రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్




**నేటి సాక్షి- మేడిపెల్లి దుమాల అనీల్ మే 21 :** క్యూఆర్ కోడ్ & సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు రెండవ స్థానం, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు ఆరవ స్థానం. మొదటి పది స్థానాలో జిల్లా కు రెండు స్థానాలు ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు? పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదు దారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు. QR కోడ్ & CFC ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో 10 పోలీస్ స్టేషన్ లు ఎంపిక కాగా జగిత్యాల జిల్లా నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేడిపల్లి ఎస్.ఐ శ్యామ్ రాజ్(రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం), ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ (రాష్ట్ర స్థాయిలో ఆరవ స్థానం ) వచ్చి ఉత్తమ పోలీస్ స్టేషన్లుగా లు గా ఎంపిక కావడం జరిగింది..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రూ,5 కోట్ల 30 లక్షలతో మక్తల్ లో క్రీడలకు పెద్దపీట

- నియోజవర్గ వ్యాప్తంగా గ్రౌండ్ ల అభివృద్ధికి నిధుల కేటాయింపు
- ప్రకటించిన శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి గారు, పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి, నారాయణపేట, మే 21 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గాన్ని క్రీడా పరంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు సాయం చేస్తానని, అందులో భాగంగా నియోజకవర్గంలోని పలు మండలాల్లో గ్రౌండ్ ల అభివృద్ధి కోసం ఐదు కోట్ల 30 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆహ్వానం మేరకు బుధవారం మధ్యాహ్నం మక్తల్ గ్రౌండ్ ను శాట్స్ చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ..ప్రతి మండలానికి గ్రౌండ్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని శాట్స్ చైర్మన్ ను కోరారు. దీంతోపాటు మక్తల్ గ్రౌండ్ ఆవం-ణలో 400 మీటర్ల సింథటిక్ ట్రాక్ ఏర్పాటు, వాలీబాల్ కబడ్డీ క్రికెట్ కోచ్ ల నియామకం, జిమ్ పరికరాలు షటిల్ కబడ్డీ బ్యాడ్మింటన్ కోర్టులో ఏర్పాటు, స్విమ్మింగ్ పూల్ స్పోర్ట్స్ హాస్టల్, గ్రౌండ్ చుట్టూ ప్రహరీ గోడ, జిమ్ పరికరాలు, కరాటే మ్యాట్, వాష్ రూమ్ లు, తాగునీటి సదుపాయం, వాచ్మెన్ లో ఇలా 15 అంశాలతో సదు-పాయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. నియోజవర్గం నుంచే ఎక్కువ మంది పిటిలుగా ఎంపికయ్యారని, క్రీడలకు మక్తల్ లో అధిక ప్రాధాన్యత ఉందని, నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే వినతి పై స్పందించిన శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ... మక్తల్ పట్టణంలో గ్రౌండ్ అభివృద్ధి కోసం రెండు కోట్ల 50 లక్షలు, ఆత్మకూరులో గ్రౌండ్ అభివృద్ధి కోసం కోటి 50 లక్షలు, నర్వలో గ్రౌండ్ కోసం 50 లక్షలు,అమరచింతలో గ్రౌండ్ అభివృద్ధి కోసం 50 లక్షలు, ఉట్కూరులో గ్రౌండ్ అభివృద్ధి కోసం 30 లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఎమ్మెల్యే అడిగిన 15 అంశాలలో దాదాపు 11 అంశాలను మంజూరు చేస్తున్నట్లు అక్కడికక్కడే ప్రకటించారు. జిమ్ పరికరాల కేటాయింపు ఈ ఏడాదికి పూర్తయిందని, వచ్చే ఏడాది బడ్జెట్లో నియోజకవర్గం మొత్తానికి కలిపి కోటి రూపాయల జిమ్ పరికరాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఇక స్పోర్ట్స్ హాస్టల్, స్విమ్మింగ్ పూల్ సదు-పాయం కు కాస్త సమయం పడుతుందని అన్నారు. ప్రహరీ గోడను ఎమ్మెల్యే నిధులనుంచే నిర్మించుకోవచ్చు అని తెలిపారు. మక్తల్ లో 2000 మంది విద్యార్థులను క్రీడా ఎంపికలకు సిద్ధం చేయాలని, అప్పుడు మరిన్ని నిధులతో పాటు అభివృద్ధి పనులను చేపడతానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పిఈటిలు, క్రీడాకారులు శాట్స్ చైర్మన్ ను షాలువా కప్పి సత్కరించారు. అనంతరం మక్తల్ సూపర్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా టైటానిక్ వీరభద్ర జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. సరదాగా కాసేపు ఇద్దరు నేతలు బ్యాటింగ్, బౌలింగ్ తో అలరించారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివైఎస్ ఓ వెంకటేష్ శెట్టి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, నాయకులు కోళ్ళ వెంకటేష్, ఆనంద్ గౌడ్, రాజప్ప గౌడ, శివరాం రెడ్డి, వల్లంపల్లి లక్ష్మణ్ కావలి తాయప్ప, శంషుద్దీన్, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్, శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, వర్కూరు ఆంజనేయులు శాలంబిన్ ఉమార్, నేతలు కావలి ఆంజనేయులు, గుంతలి శివ కుమార్, రహీం పటేల్, నాగరాజు, కావలి రాజేందర్, ఓబ్లేష్ ,వాకిటి శ్యామ్, నాగేష్, వాకిటి హనుమంతు, కల్లూరి గోవర్ధన్, భాస్కర్, రవీందర్, బ్యాగరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీళ్లు ఇచ్చినందుకే కేసీఆర్‌పై కక్ష సాధింపా?

## మానకొండూరు సోషల్ మీడియా ఇంచార్జ్ ఏల శేఖర్ బాబు



**నేటి సాక్షి, బెజ్జంకి:** ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా భీడుభూములకు సాగునీళ్లు అందించడంతో రాష్ట్ర రైతుల జీవితం మారిపోయిందని, అలాంటి ప్రజాక్షేమ నాయకుడిపై కుట్ర రాజకీయాలు నడుపుతూ కక్ష సాధింపు చర్యలు చేపట్టడం దుర్మార్గమని మానకొండూరు సోషల్ మీడియా ఇంచార్జ్ ఏల శేఖర్ బాబు ఆరోపించారు. ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను అమలు చేయలేని ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ డ్రామాలు పన్నుతోందని విమర్శించారు.

**రైతుల ఆశలకే శ్రీరామ రక్షగా నిలిచిన కేసీఆర్**

సమైక్యాంధ్ర పాలనలో సాగునీరు, తాగునీరు లేక విలవిలలాడిన తెలంగాణ రైతులు కేసీఆర్ ప్రభుత్వంలో కాళేశ్వరం ద్వారా నీళ్ల తడితో నిండిపోయిన పంట పొలాలను చూశారని అన్నారు. "2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేవలం మూడున్నరేళ్లలోనే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి కోటి ఎకరాలకు సాగునీళ్లు అందించిన కేసీఆర్ నిజమైన అపర భగీరథుడని కొనియాడారు. బెజ్జంకి మండలంలోని చెరువులు మత్తళ్ళు దూకినట్టు నిండిపోయిన దృశ్యాలను రైతులు మర్చిపోలేరని, మిడ్ మానేరు , అనంతగిరి ప్రాజెక్టుల ద్వారా ఇల్లంతకుంట -బెజ్జంకి ప్రాంతాల్లో పంటల సాగు సాధ్యపడిందని వివరించారు. "కాళేశ్వరం పైన అవాకులు చవాకులు మాట్లాడే కాంగ్రెస్ నేతలకు రైతులే బుద్ధి చెబుతారు" అని శేఖర్ బాబు అన్నారు. "కమిషన్ల కోసం నోటీసులు ఇచ్చి కేసీఆర్ పై విష ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి, నీకు ముసుళ్ల పండుగ దగ్గరలోనే ఉందన్నది మర్చిపోవద్దు" అని తీవ్ర హెచ్చరిక చేశారు.

**"కాళేశ్వరం అంటే కేసీఆర్ - కేసీఆర్ అంటే కాళేశ్వరం"**

కేసీఆర్ పైన ఎన్ని అబద్ధాలు, బూటకపు ఆరోపణలు చేసినా రైతులు నమ్మరని, వారి హృదయాల్లో కేసీఆర్ స్థానం అమోఘమని స్పష్టం చేశారు. కాళేశ్వరం పై కుట్ర రాజకీయాలు మానుకోవాలని, లేనిచో తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎగరేస్తారని హెచ్చరించారు.

# అభివృద్ధి పనులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## నాగార్జున సాగర్ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పరిశీలన



**నేటిసాక్షి, నల్లగొండ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజక వర్గానికి మంజురైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి, నాగార్జునసాగర్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దవూర మండలం చలకుర్తిలో ఉన్న ప్రభుత్వ భూమి (ఎన్ఎస్ పి)ని ఆమె తనిఖీ చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో పల్లె ప్రకృతి వనాన్ని నిర్వహిస్తుండగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి గల అవకాశాలను ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ప్రభుత్వ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, అక్కడ ప్రధాన రహదారిపై తరచూ సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు గాను ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు పరిశీలించిన్ తగు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల లో డిగ్రీ కళాశాల వస్తున్న దృష్ట్యా, ఇదివరకు ఉన్న పాత బీఈడీ కళాశాలను తమకు కేటాయించాలని బీసీ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, వారి కోరిక మేరకు జిల్లా కలెక్టర్ పాత బిఈడి కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో మరమ్మతులు చేపట్టాలని, చెట్లు, మట్టి అన్నిటిని తొలగించి శుభ్రంగా చేయాలని, ర్యాంపుతో సహా, టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం భవనాన్ని తనిఖీ చేశారు. దాంతోపాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల సంఖ్య, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ అన్నింటిని పరిశీలించారు. అంతేకాక ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నగేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నందికొండ మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థలానికి సంబంధించి, భవిత కేంద్రం లో కల్పించాల్సిన సౌకర్యాలు, తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు, ఏఈ లస్కర్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, పెద్దవూర ఎంపీడీవో నాయక్, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో బయట తిరిగే ఉపేక్షించేది లేదు

## ఏఎస్సై శంకర్ రావు



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల పరిసర ప్రాంతాలలో ఇసుక,మట్టి అక్రమ రవాణా ను అరికట్టే విషయంలో విస్తృతంగా పెట్రోలింగ్ చేసి ఆయా గ్రామాల పొలిమేళ్లలో ఉన్నటువంటి కోళ్ల ఫారాలను ఏఎస్సై శంకర్ రావు పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.అందులో పని చేస్తున్నటువంటి ఇతర రాష్ట్రాలవారైన ఛత్తీస్ ఘడ్, అస్సాం నకు చెందిన వర్కర్స్ ను పిలిచి వారితో మాట్లాడి వారి పూర్తి వివరాలు, వారు చేస్తున్నటువంటి కోళ్ల ఫారంలలోకాని కంపెనీలలో కానీ పని చేస్తూ వారికి సమకూర్చిన షెల్టర్ ప్లేస్ లో ఉండాలి బయట ఎక్కడ తిరగకూడదని, రాత్రిపూట ఎక్కడైనా కనిపించినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని, వారిని తీసుకువచ్చిన టేక్ దార్ లను హెచ్చరించారు. గంజాయి కానీ ఇతరత్రా మత్తు పదార్థాలు సేవించినారని పోలీసువారికి సమాచారం వచ్చిన కనబడిన ఎవరిని ఉపేక్షించకుండా చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. యాజమాన్యంకు కూడా వారి పట్ల జాగ్రత్తగా మెలుకువలు తీసుకోవాలని, వారు నివసించుచున్న రూములను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. బెజ్జంకి మండల గ్రామాలలో రాత్రిపూట ఎలాంటి అస్థికి సంబంధించిన నేరంలు జరగకుండా గ్రామాలలో పెట్రోలింగ్ చేయడం జరుగు తుందని, పాత నేరచరిత్ర ఉన్న వ్యక్తులను రాత్రి వేళలో వారి ఇంటికి వెళ్ళి చెక్ చేసి వారితో మాట్లాడటం జరుగుతుందని ముఖ్యంగా గ్రామస్తులతో గ్రామాలలో ఆస్తికి సంబంధించిన అసాంఘిక విషయాలు జరిగిన వాటిని ఛేదించడం కోసం ఆయా గ్రామాల్లో సీసీ కెమెరాలు పెట్టుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**నేటిసాక్షి, త్రిపురారం :** భారత మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత నేత, రాజీవ్ గాంధీ వర్ధంతినీ బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల నాయకులు పూల మాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహానేత రాజీవ్ గాంధీ అని వారి సేవలను కొనియాడారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, బిట్టు రవికుమార్, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పద్మ,డ్రిప్ వెంకట్ రెడ్డి, అనంత రెడ్డి, పాండు నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గంగమ్మ జాతర

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధా రెడ్డి



**నేటిసాక్షి రామచంద్రాపురం :** చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం మండలం రాయల చెరువు గ్రామంలో వైభవంగా గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు బుధవారం వేడుకగా నిర్వహించారు. జాతర సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా రాయల చెరువు గ్రామంకు విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు. పులివర్తి సుధా రెడ్డికి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాయల చెరువు గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన పులివర్తి సుధా రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, మాజీ మాధవి,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నేటి సాక్షి - ధర్మపురి ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి పట్టణానికి చెందిన వొడ్నాల భూమేశ్వర్ తన భార్య అయిన బిందు కరీంనగర్ లో టిటిసి ట్రైనింగ్ చేస్తుంది. ప్రతి రోజు ధర్మపురి నుంచి బస్సు ఎక్కి కరీంనగర్ వెళ్తుంది, ఎప్పటి లాగే బుధవారం రోజున బిందు భర్త భూమేశ్వర్ తన బైకుపై తన భార్యను ధర్మపురి బస్టాండ్ వద్ద బస్సు ఎక్కిద్దామని ధర్మపురి బస్టాండుకు వెళ్లుచుండగా తమ ముందటి నుండే బస్సు వెళ్ళినది. బస్సు ఆపి తన భార్యను బస్సు ఎక్కిద్దామని బుద్దేసి పల్లి వైపు వెళు చుండగా ఉదయం సమయం 7:10 గంటలకు ధర్మపురి శివారులోని భారత్ పెట్రోల్ బంక్ చేరుకోగానే వారికి జగిత్యాల నుంచి ఎదురుగా ధర్మపురి వస్తున్న టాటా ఏసీ వాహనం అకస్మాత్తుగా కుడివైపు పెట్రోల్ బంక్ వైపు తిప్పి వారి మోటార్ సైకిల్ నీ ఢీ కొట్టినాడు. వెంటనే భార్యాభర్తలిద్దరూ మోటార్ సైకిల్ నుండి కింద పడగా భూమేశ్వర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. బిందు కుడి కాలుకు గాయమైంది. వారి బంధువులకు ఈ విషయం తెలవగా వారిని చికిత్స గురించి 108 అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకుపోయినారు. భూమేష్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపగ మెరుగైన చికిత్స గురించి కరీంనగర్ శ్రీ లక్ష్మీనరసింహ ఆసుపత్రికి తీసుకొని పోగా సుమారు 9:55 గంటలకు చనిపోయినట్లు వైద్యులు తెలిపినారు. టాటా ఏసీ వాహనం నడిపిన డ్రైవర్ సల్లూరి రాజేష్ గా గుర్తించారు. ఇట్టి రోడ్డు ప్రమాదం రోడ్డు ప్రమాదంపై వొడ్నాల బిందు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటం జరుగుతుంది అని ధర్మపురి ఎస్ ఐ ఉదయ్ కుమార్ తెలిపారు



# మట్టిని తరలిస్తున్న వాహనాల సీజ్



**నేటి సాక్షి, జిన్నారం :** అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గడ్డపోతారం మున్సిపల్ గ్రామ శివారులోని 79 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు అనే విషయాన్ని స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం రాత్రి పోలీసు, రెవెన్యూ అధికారులు మట్టిని తరలిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ మట్టిని తరలించేందుకు సిద్ధంగా ఉన్న రెండు జెసిబి వాహనాలతో పాటు మరో రెండు టిప్పర్లను పోలీసులు సీజ్ చేశారు. వాహన యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు సీఐ వెల్లడించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
22 మే 2025


# ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న ఇథనాల్ ఫ్యాక్టరీలో అడ్డదారి పనులు

## గుగ్గిళ్ల,తిమ్మాయి పల్లి గ్రామ ప్రజల్లో ఆందోళన



**నేటి సాక్షి, బెజ్జంకి :** గుగ్గిళ్ల,తిమ్మాయి పల్లి గ్రామ శివారులో స్థిరంగా ఉన్న శాంతి వాతావరణాన్ని భంగం చేస్తూ, కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ (తేదీ: 10/06/2025) ఉన్నప్పటికీ, ఒక ప్రైవేట్ సంస్థ ఇథనల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిర్బంధంగా కొనసాగి స్తోందని, కోర్టు తాత్కాలిక ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆయా సంస్థ పనులను కొనసాగించడం పై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది న్యాయ వ్యవస్థను తక్కువ చేసి, ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేయడమే అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామానికి సమీపంగా రసాయనాల తో కూడిన ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల భూమి, నీటి కాలుష్యం తీవ్రంగా పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.ఇక సంబంధిత అధికారుల పట్టించకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని కోర్టు ఆదేశాల అమలులో విఫలమవడమే కాక, ప్రజల ఆరోగ్య హక్కును తృణప్రాయంగా చూసే ఈ పరిస్థితిపై అధికార యంత్రాంగం స్పందించాల్సిన అవసరం ఉందని, ప్రజలు ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తూ పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శనలకు సిద్ధమవుతున్నరని, కోర్టు తీర్పునే లెక్క చేయకుండా పనులు చేయడమే కాకుండా కోర్ట్ ఆధార్ న్యాయాన్ని అపహాస్యం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# భారత నిర్మాణానికి పునాది వేసిన రాజీవ్ గాంధీ

## ఐ ఎన్ టు యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఐ ఎన్ టు యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ RG-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధాని, యువ భారత నాయకు రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక జనక్ భవన్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ ఎన్ టు యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి. హాజరై ప్రసంగించారు. మాట్లాడుతూ.దేశానికి తన జీవితాన్ని అంకితం చేసిన రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకోవడానికి మనం భారత నిర్మాణానికి పునాది వేసిన దృష్టి పరుడైన నాయకుడు. ఆయన తీసుకున్న నిర్ణయాలు విద్య, సమాచార రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపించాయి. ముఖ్యంగా ఐటి రంగంలో చూపిన దూరదృష్టి కారణంగానే నేడు భారత్ డిజిటల్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తోంది, అత్యంత చిన్న వయస్సులో ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని విజయవంతంగా నడిపిన రాజీవ్ గాంధీ నాయకత్వం ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువతపై ఆయనకు గల నమ్మకం వల్లే అనేక ప్రణాళికలు అమలైంది.పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, ప్రజలకు ప్రత్యక్ష పాలనలో భాగస్వామ్యం కలిగించే విధంగా తీసుకున్న చర్యలు ప్రజాస్వామ్యపట్ల ఉన్న నిబద్ధతను సూచిస్తాయని వివరించారు. దుష్టశక్తుల పేలుడులో ప్రాణాలు కోల్పోయిన రాజీవ్ గాంధీ. భారతీ-య రాజకీయాల్లో అపూర్వమైన లోటుగా మిగిలారని, అయితే ఆశయాలు ఇప్పటికీ మన ప్రయాణానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ సందర్భంగా యువతలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాజీవ్ గాంధీ ఆశయాలకు నిజమైన నివాళి ఆయన కలలను నెరవేర్చడమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్. యాదవ్, వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి దాస్, పిట్ సెక్రటరీ ఆంజనేయులు, సీనియర్ మంద రమేష్ , తాటి రాజయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, బర్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిరుపేద యువతి వివాహం

## పెళ్లి పెద్దగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ =దంపతులు కన్యాదాత గా వ్యవహరిస్తూ =సాంప్రదాయ పద్ధతి లో జరిపిన మానస వివాహం.నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు.మానస వివాహ ఏర్పాట్ల కోసం కృషి మరియు సహాయం చేసిన వారందరికి ధన్యవాదాలు తెలిపిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్. రామగుండంలో ఉన్న తబితా ఆశ్రమంలో ఉన్న నిరుపేద యువతి మానస వివాహాన్ని జిల్లా కేంద్రంలో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన మానస చిన్న తనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన నేపథ్యంలో రామగుండంలో ఉన్న తబితా ఆశ్రమంలో చేరిందని పేర్కొన్నారు. మానస ఆశ్రమం లో చేరినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు పదహారు సంవత్సరాల పాటు తబితా ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల దంపతులు వారి పిల్లల వలె విద్యా బుద్ధులు నేర్పించి పోషించడం జరిగిందని ఆయన అన్నారు. మానస ఆశ్రమంలో ఉంటూ డిగ్రీ చదువు పూర్తి చేసిందని, అదే విధంగా ఆశ్రమంలోని పిల్లలందరికి విద్యబుద్దులు నేర్పించేదని అన్నారు. మానస కు జనగామ జిల్లా కు చెందిన యువకుడితో గత కొన్ని నెలల క్రితం పెళ్లి సంబంధం నిశ్చయం జరిగిందని, మానస వివాహం ఘనంగా నిర్వహించేందుకు సంబంధించిన జిల్లా కలెక్టర్ వివిధ శాఖ అధికారులు అదే విధంగా పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మానస వివాహం ఘనంగా జరిపించేందుకు తగిన సహాకారం అందించడం జరిగిందని ఆయన అన్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ పెళ్లి పెద్దగా వ్యవహారించి, ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల దంపతులు కన్యాదాతగా వ్యవహరిస్తూ మానస కు తల్లిదండ్రులు లేని లోటును తీర్చారని, నిరుపేద యువతి మానస వివాహం కు స్థానిక ఎమ్మెల్యే విజయరమణరావు, ఆదనపు కలెక్టర్ వేణు పెద్దపల్లి డిసిపీ కరుణాకర్ ఏసీపీ గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, DWO వేణుగోపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం దంపతులు, పిటి స్వామి, బాదే వెంకటేష్, లెనిన్, రమేష్, మరియు స్వచ్ఛందా సంస్థల ఐక్యవేదిక నిర్వహకులు గోలివాడ చంద్రకళ, ఆర్తి విజయ, రామ, జయహెూ జక్కిని శ్రీలత, హెల్పింగ్ హాండ్స్ శ్యామ్, జిల్లా వివిధ శాఖ అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి నందుకు ప్రకటన లో పేరు పేరున దినేష్ ధన్యవాదాలు తెలిపారు.

# బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బీసీలకు చట్టసభలో 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనాభాలో అత్యధికంగా బీసీలు ఉన్నప్పటికీ కూడా చట్టసభలలో బలహీన వర్గాల ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గుతూ వస్తుందని, అగ్రవర్ణాల ఆధిపత్యంలో బీసీలు ఓటు బ్యాంకు గానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల దిశగా బీసీలను రానివ్వకుండా గ్రామస్థాయి-ంలోని బీసీలను అంచివేస్తున్నారని, బీసీలు కేవలం గ్రామాలలో చిన్నచిన్న పదవులు ఆశ చూపి, బీసీ లను గ్రామ మండల స్థాయి వరకు పరిమితం చేస్తూ, రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా అక్రవర్ణ కులాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి రాష్ట్రంలో బలహీన వర్గాల జనాభా అత్యధికంగా ఉన్నా కూడా అనుకున్న స్థాయిలో బీసీలు చట్ట సభలలోకి అడుగు పెట్టలేక పోతున్నారని, కాబట్టి బీసీలకు చట్టసభలలో 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తే బీసీలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో బీసీలకు అవకాశం కల్పిస్తే, పేదరిక నిర్మూలన దిశగా బీసీల బ్రతుకులు మారే అవకాశం ఉంటుందని అన్నారు. బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించి, బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకొని ఆ దిశగా అడుగులు వేయాలని, ఆయన అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తమ్మడబోయిన అర్జున్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జయరాజ్, రాపోలు పరమేష్, మురళీ, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

**నేటి సాక్షి - ధర్మపురి ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన ఘటికే చిన్నయ్య వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తేదీ 29-8-2022 రోజున ఉదయం 6 గంటల సమయంలో చిన్నయ్య స్తంభంపల్లి వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామం లో గల పొలం వద్ద గడ్డి కుప్పలు తీయడానికి వెళ్ళగా కరెంటు వైర్లు తాగి మరణించడం జరిగింది.మృతుడి భార్య తన భర్త మరణం పట్ల అనుమానం వ్యక్తం చేయగా వెల్లటూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అదే గ్రామానికి చెందిన ఘటికే తిరుపతి మరియు చెట్ల సుధాకర్ లతో చిన్నయ్యకు పలుమార్లు గొడవలు కావడం జరిగింది. ఇదే గొడవను మనసులో పెట్టుకొని చిన్నయ్యను చంపాలని ఉద్దేశంతో సుధాకర్ మరియు తిరుపతి లు పొలంలో కరెంటు వైర్లు అమరిచినట్లు దర్యాప్తులో తేలడం జరిగింది. చిన్నయ్య మృతికి కారణమైన తిరుపతి, సుధాకర్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది కేస్ ను విచారించిన Hon'ble Addl.Sessions జడ్జి జగిత్యాల నారాయణ నిందితుల అయన ఘటికే తిరుపతి మరియు చెట్ల సుధాకర్ లకు జీవిత ఖైదు తో పాటు 12000/- రూపాయల ఒక్కరికీ జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఇట్టి కేస్ లో పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను సాక్ష్యులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ఇట్టి శిక్ష లు పడటానిక కృషిచేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం అదేవిధంగా పోలీస్ శాఖ తరఫున ఇట్టి నేరపరిశోధన అధికరులైన ధర్మపురి సి.ఐ లు కోటేశ్వర్ ,రమణమూర్తి ,కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్ ఎస్.ఐ జి.శ్రీకాంత్,కిరణ్ కుమార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

# గంగమ్మజాతమహెూత్సవంలోపాల్గొన్నమాజీ మంత్రి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వడమాలపేట మండలం టి సి అగ్రహారం లో శ్రీశ్రీశ్రీ గంగమ్మ జాతర మహెూత్సవంలో పాల్గొన్న ఆమెకు గ్రామస్థులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,ఆలయం కార్యనిర్వాకులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం గంగమ్మ జాతర వేడుకలలో సాయంత్రం గంగమ్మ తల్లికి విశేష పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్న ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వడమాలపేట మండలం నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న బావిని పూడ్చివేసిన పోలీసులు



**నేటి సాక్షి చేర్యాల:** ప్రమాదాల నివారణలో భాగంగా రేబర్తి గ్రామ శివారులో వల్లంపట్ల వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఉన్న బావిని మట్టితో పూడ్చివేసిన మద్దూర్ పోలీసులు. ఈరోజు మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, పోలీస్ సిబ్బందితో కలిసి రెబర్తి గ్రామ శివారులోని వల్లంపట్ల వెళ్ళు దారిలో రోడ్డుకు పక్కనే ప్రమాద స్థితిలో ఉన్న కాలకోటి నర్సింహా రెడ్డి యొక్క వ్యవసాయ బావిని పూడిపించడం జరిగినది. రోడ్డు పక్కనుండి వెళ్లి తెలిసి తెలియక ఎవరైనా అందులో పడి మరణించే అవకాశం ఉన్నందున ప్రమాదాల నివారణలో భాగంగా వ్యవసాయ బావిని పూడ్చివేయడం జరిగిందని తెలిపారు.

# మావోయిస్టులపై.. అతిపెద్ద విజయం

## ఛత్తీస్గఢ్ ఎన్ కౌంటర్ పై..ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు



**నేటి సాక్షి - తెలంగాణ స్టేట్ బ్యూరో ( రాధారపు నర్సయ్య ) :** ఛత్తీస్గఢ్ నారాయణ పూర్ ఎన్ కౌంటర్ పై ప్రధాని మోదీ స్పందించారు.మావోయిస్టులపై అతిపెద్ద విజయంగా భావిస్తున్నట్టు ఆయన అన్నారు. దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా 'ఆపరేషన్ మావోయిస్టు' కార్యక్రమం చేపట్టినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మావోయిజం మూలాలను చెరిపేస్తున్నామన్న ప్రధాని మోదీ 'శాంతి భద్రతల' కోసం మావోయిస్టులను అంతంచేస్తామని చెప్పారు. కాగా ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో ఇరవై ఏడు మంది మావోయిస్టులు మరణించడంపై ఆయన స్పందించారు. భద్రతాదళాల విజయం చూసి గర్వంగా ఉందన్న మోదీ, మావోయిజాన్ని తుదముట్టించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అడవుల్లో ఉంటూ అభివృద్ధికి అడ్డంపడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మోదీ అన్నారు. మావోయిస్టుల అగ్రనేతలు కూడా మ-రణించడంతో మావోలకు ఇది ఎదురుదెబ్బగా మోదీ అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఎక్స్ లో మోడీ పోస్టు చేశారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఒక మైలురాయి విజయం

### నారాయణ పూర్ ఎన్ కౌంటర్ పై అమిత్ షా ట్వీట్



**నేటి సాక్షి - తెలంగాణ స్టేట్ బ్యూరో ( రాధారపు నర్సయ్య ) :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు 27 మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి. సీపీఐ - మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు నక్సల్ ఉద్యమానికి వెన్నెముక అయిన నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజంపై భారత్ చేసిన మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి హోదా కలిగిన నాయకుడిని దళాలు మట్టుబెట్టడం ఇదే మొదటిసారి. మావోయిస్టులను హతమార్చిన.. ధైర్యవంతులైన భద్రతా దళాలు , ఏజెన్సీలను అభినందిస్తున్నాను. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత 54 మంది నక్సలైట్లను అరెస్టు, 84 మంది నక్సలైట్లు లొంగిపోయారని తెలియజేయడం సంతోషంగా ఉంది. మార్చి 31, 2026లోపు నక్సలిజాన్ని నిర్మూలించాలని మోదీ ప్రభుత్వం సంకల్పించింది.' అంటూ అమిత్ షా ట్వీట్ చేశారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి




**నేటి సాక్షి - తెలంగాణ స్టేట్ బ్యూరో ( రాధారపు నర్సయ్య ) :** పీడిత ప్రజల విముక్తి కోసం గత అర్ధ శతాబ్దం నుండి పోరాటం చేస్తున్న మావోయిస్టులతో చర్చలు జరపడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సార్యం వీడి వెంటనే కాల్పులు విరమణ చేయాలని శాంతి చర్చల కమిటి ఛైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హెూటల్ లో శాంతి చర్చల కమిటి ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జైసింగ్ రాథోడ్ అధ్యక్షతన బుధవారం జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మధ్య భారతదేశంలో జరుగుతున్న పోలీసులకు నక్సలైట్లకు మధ్య జరుగుతున్న అంతర్ యుద్ధంలో సామాన్య ప్రజలు, అమాయక ఆదివాసీలు చనిపోతున్నారని, ఆరు నెలల పాప, గర్భవతి, ఆహారం కోసం అడవికి వెళ్ళిన ఆదివాసీలు అసువులు బాస్తున్నారని, రాజ్యం తరుపున పోలీసులు సైతం మరణించి మధ్య భారతమంతా నెత్తురోడుతున్నదని అన్నారు. చనిపోతున్న వారిలో ఎవరు మావోయిస్టులో, ఎవరు ఆదివాసీలో తెలియని స్థితి నెలకొన్నదని ఈ మారణహెూమాన్ని గమనించిన శాంతి చర్చల కమిటి అభ్యర్థన మేరకు మావోయిస్టు పార్టీ కాల్పులు విరమణ చేసి శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని, కేంద్ర ప్రభుత్వం మాత్రం స్పందించకుండా దాడులను మరింత పెంచి సామాన్య ప్రజలను సైతం నిష్కారణంగా చంపేస్తున్నారని, కాల్పుల విరమణ స్థితిలో ఉన్నవాళ్ళను చుట్టుముట్టి చంపేయడం చాలా దుర్మార్గమని విమర్శించారు. భారతదేశంలో రక్తమెందుకు పారాలి? పోలీసులు, సామాన్య ప్రజలు, మావోయిస్టులు ఎందుకు చనిపోవాలని ప్రశ్నించాడు. హక్కుల కోసం పోరాటం జరిగిన నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, అస్సాం, మణిపూర్ ఉద్యమకారులతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకున్న భారత పాలకులు మావోయిస్టులతో చర్చలు జరిపితే సమస్య ఏంటని ప్రశ్నించారు. కాల్పుల విరమణ, శాంతి చర్చల కోసం కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లాంటి వాళ్ళను సంప్రదించాలని చూసినా వారు పట్టించుకోవడం లేదని అన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడం కోసం ప్రధాని మోడీ, హెూం మంత్రి వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఉగ్రవాదులను దేశంపైకి ఉసిగొల్పి అమాకులను చంపుతున్న శత్రు దేశంతో చర్చలు జరుపుతున్న పాలకులు మన దేశ పోరాటయోధులతో ఎందుకు చర్చలు జరపడం లేదో ప్రజలంతా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్ ఘడ్ లో ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపుతామని మానిఫెస్టోలో పొందుపరచి అందుకు బిన్నంగా ప్రవర్తిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యల వల్ల మధ్య భారత దేశంలో ఆదివాసీల జీవనం మొత్తం చిన్నాభిన్నమై జీవించే హక్కు కోల్పోతున్నారని అన్నారు. ఇక నుండి ఏ ఒక్కరు చనిపోయినా మోడీ, అమిత్ షా లే బాధ్యత వహించాలని, మధ్య భారత క్రూరత్వానికి బిజెపి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. దేశ భక్తి అంటే దేశంలోని ప్రజలు అభివృద్ధి చెంది సమానత్వం రావాలని, దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెట్టడం కాదని అన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన పాలకులు రాజ్యాంగ హక్కులను హరించి వేయడాన్ని ఎవరు ఒప్పుకోరని అన్నారు. మావోయిస్టులను చంపిన పోలీసులకు డబ్బులిస్తామని ప్రకటించడం ఏ నీతి అని, ఆర్ ఎస్ ఎస్ నీతి ఇదేనా? ఇది బుద్ధుడు పుట్టిన నేలనా అని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాంతి చర్చల కమిటి రాష్ట్ర సభ్యుడు సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, చుంచు రాజేందర్, అనిక్ సిద్ధికి, చిల్ల రాజేంద్రప్రసాద్, బొట్ల బిక్షపతి, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ లు మాట్లాడుతూ మావోయిస్టులతో చర్చలు జరిపి భారతదేశంలోని ప్రజలను కాపాడాలని, చర్చలు జరపాల్సిన పాలకులు బేషిజానికి పోరాదని, చర్చలను పాలనలో బాగంగా చూడాలని అన్నారు. ఆపరేషన్ కగార్ ప్రకటించిన తర్వాత మధ్య భారతదేశంలోని ఆదివాసీ ప్రజలను ఇళ్ల నుండి బయటకు రాకుండా నిర్బంధించి కనీస సౌకర్యాలు లేక హింసిస్తున్నారని, ప్రజలను రక్షించాల్సిన పాలకులు మారణహెూమానికి పాల్పడుతుంటే పౌర సమాజం మౌనంగా ఉండరాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు ద్వారా ఎన్నుకోబడిన పాలకులు అదే ప్రజలను చంపడం దుర్మార్గమని, శాంతి చర్చలను సామాన్యుల సమస్యగా చూడాలని అన్నారు. దాయాది దేశంతో చర్చలు జరపడానికి అఖిలపక్ష కమిటీలను వేసిన కేంద్ర ప్రభుత్వం పట్టింపులకు పోకుండా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడానికి అఖిల పక్ష కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. పౌర సమాజం వివిధ ప్రజా సంఘాల నాయకులు అన్ని ప్రతిపక్ష పార్టీలను సంప్రదించి శాంతి చర్చల కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్ నబీ, పండుగ శ్రీనివాస్, ఆదినారాయణ, దొమ్మటి ప్రవీణ్ కుమార్, కోంర్ర నర్సింగరావు, మిద్దేపాక ఎల్లన్న, బానోతు మంగీలాల్, ఉదయ్ సింగ్, డాక్టర్ జగదీష్, ముంజాల బిక్షపతి గౌడ్, రాదండి దేవేందర్, నున్న అప్పారావు, సూరం నిరంజన్, ఐతం నగేష్, నలిగింటి చంద్రమౌళి, సింగారపు అరుణ, పోతరాజు లక్ష్మీనారాయణ, బౌషెట్టి వెంకన్న, కందుకూరి దేవదాసు, యాకయ్య, వలపదాసు కుమార్, ఆర్ వి చలం, లాజరస్, కల్లెపెల్లి సుభద్ర, వెంకట నాయక్, మర్రి మహేష్, ధబ్బకట్ల సుమన్, పళ్ళకొండ హరికుమార్, చాగంటి కిషన్, ఎర్ర విజయ్, మంగీలాల్ నాయక్, మాన్ సింగ్, బిరుదురాజు శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన ఉమ్మడి మేడిపెల్లి మండల ప్రజల చిరకాల కోరిక



**నేటి సాక్షి- మేడిపెల్లి దుమాల అనీల్ మే 21 :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో 2025 -26 సంవత్సరం నుండి నూతనంగా జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం నకు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్. బుధవారం రోజున జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో 2025-26 సంవత్సరమునకు నూతన జూనియర్ కళాశాల ప్రారంభించడం జరిగింది. ప్రారంభ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. శాసనసభ్యులు వేములవాడ నియోజకవర్గం పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్. విశిష్టంగా మారుమూల ప్రాంతంలో మేడిపల్లి, భీమారం మండలంలో ని విద్యార్థులకు అన్ని సౌకర్యాలుగా ఉండేందుకు ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని మండల కేంద్రంలో కళాశాలలో వచ్చిన గ్రూపుల్లో అడ్మిషన్ తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. కళాశాలకు అవసరమైన కార్పస్ పండు గాను గౌరవ ఎమ్మెల్యే ఒక లక్ష రూపాయలు అందిస్తానని అన్నారు ఒక ఎకరం భూమి కళాశాల నిర్మాణానికి రెవెన్యూ అధికారులు కేటాయించారని త్వరలోనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాల భవనం నిర్మాణం అయ్యేంతవరకు స్థానిక జెడ్పిఎస్ఎస్ హైస్కూల్ తరగతుల నిర్వహణకు ఏర్పాటు చేస్తామన్నారు అసంపూర్తి హై స్కూల్ నూతన భవనం వచ్చే మూడు నెలల్లో పూర్తి చేసేలా చూస్తామన్నారు స్థానిక కళాశాలలో తమ పిల్లలను చేర్పించి కళాశాల విజయవంతంగా నడిచేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు ఈ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ హెచ్ ఈ సి కోర్సులకు ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియం లలో అప్లికేషన్లు చేసుకోగలరని సూచించారు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి. కళాశాల నిర్వాహకు ప్రస్తుతం ప్రిన్సిపాల్ తో ఐదుగురు అధ్యాపకులు నియమించబడ్డారు మిగతా వారిని ఈ నెల ఆఖరి వరకు ఏర్పాటు చేస్తామని జిల్లా ఇంటర్ విద్యాధికారి బి నారాయణ తెలిపారు నూతన కళాశాల. భవనముకు 4,70,000 రూపాయలు కార్పస్ ఫండ్ సమకూర్చారు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి మేడిపల్లి మండల తహసిల్దార్ వసంత ఎంపీడీవో ఎంపీవో సంబంధిత అధికారులు. మండల అధ్యక్షులు. మాజీ జెడ్పిటిసిలు మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు. మాజీ ప్రజా ప్రతినిధులు. తదితరులు పాల్గొన్నారు.

## నేడే చిత్తూరు జిల్లా తెలుగు దేశం పార్టీ జిల్లా మహానాడు

### కడప వేదికగా జరుగనున్న మహానాడు విజయవంతం పై చర్చించిన , జిల్లా అధ్యక్షుడు.., చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..,ప్రధాన కార్యదర్శి, టీడీపీ శ్రేణులు



**నేటి సాక్షి చిత్తూరు :** ఈ నెల 22న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ జిల్లా స్థాయి మహానాడు సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి.., బుధవారం చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సి.ఆర్ రాజన్, టీడీపీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు..,,చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత.., జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిట్టి బాబు నాయుడు, పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్.., పార్టీ సీనియర్ నేతలు చంద్ర ప్రకాష్ తదితరులు సమావేశమై.., మహానాడు నిర్వహణ పై చర్చించారు. అదే సమయంలో కడప వేదికగా జరుగనున్న మహానాడు మహాసభలను విజయవంతం చేసే అంశాల పై సుదీర్ఘంగా సమీక్షించారు. చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే మహానాడులో తీసుకున్న నిర్ణయాలు.., తీర్మానాలను తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి నివేదించే విషయాన్ని కూడా ఈ సందర్భంగా చర్చించుకున్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి చిత్తూరు టిడిపి కార్యాలయంలో తలపెట్టిన పార్లమెంటు స్థాయి మహానాడు సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇదే స్పూర్తితో కడపలో జరిగే మహానాడును కూడా విజయవంతం చేయడంలో చిత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక భూమిక పోషించాలని నిర్ణయించారు.

## భారీ ఎన్ కౌంటర్ లో మావోయిస్టులకు 'చావుదెబ్బ'

- ఛత్తీస్గఢ్ అడవుల్లో రక్త కన్నీరు.!!
- దేశ వ్యాప్త సంచలనం
- 'అగ్రనేత'తో పాటు మరో 27 మంది నక్సలైట్లు మృతి
- 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో గొప్ప విజయంగా కీర్తించిన : అమిత్ షా
- మావోయిస్టులపై అతిపెద్ద విజయమన్న : ప్రధాని మోదీ
- దేశ వ్యాప్తంగా హై-అలర్ట్



**నేటి సాక్షి - తెలంగాణ స్టేట్ బ్యూరో ( రాధారపు నర్సయ్య ) :** ఛత్తీస్గఢ్ నారాయణ పూర్ అడవుల్లో..భద్రతా బలగాల కాల్పుల్లో.. సిపిఐ (ఎంఎల్) మావోయిస్టు పార్టీకి 'చావుదెబ్బ' తగిలింది.దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ భారీ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు కేంద్ర



కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల.కేశవ్ రావు అలియాస్ బసవరాజు అసువులు బాసారు.ఈ నమ్మకమైన సమాచారం స్వయానా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తన 'ఎక్స్ - ఖాతా' ద్వారా '30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో లభించిన చారిత్రాత్మక విజయం'గా అభివర్ణిస్తూ అగ్రనేత మృతిని ధృవీకరించారు. అదే క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా ఇది 'మావోయిస్టు'లపై అతి పెద్ద విజయమని పేర్కొన్నారు.కాగా..ఈ భారీ ఎన్ కౌంటర్ లో బసవరాజు తో పాటు మరో 27 మంది మావోయిస్టులు హతమైన సమాచారం ఉద్యమాభిమానుల్లో కలవరం సృష్టించింది.45 ఏళ్ల పాటు అడవి తల్లి తన పొత్తిళ్ళలో పెట్టుకుని.. అజ్ఞాతంలో దాచుకున్న 'ఉద్యమ బిడ్డ'లు నేలకొరిగిన విషయం గ్రహించి 'రక్త కన్నీరు' పెడుతోంది.!!

**వెంటాడి..వేటాడి..**

నారాయణ పూర్ అడవిలో బుధవారం తెల్లవారుజామునే భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తూ .. మావోయిస్టు అగ్రనేతల స్థావరాన్ని చుట్టుముట్టారు. విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో సిపిఐ (మావోయిస్ట్) పార్టీకి 'చావు దెబ్బ' తగిలింది.ఈ కాల్పుల్లో కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు అగ్ర నాయకుడు నంబల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఏ బిఆర్ దాదా ఏ గంగన్నను DRG బృందాలు అబుజ్‌మద్ అడవులలో జరిగిన చారిత్రాత్మక ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టాయి. అబుజ్‌మడ్ అడవులలో ఈ నిర్ణయాత్మక ఆపరేషన్ కోసం నారాయణ్‌పూర్..దంతేవాడ..బీజాపూర్..కొండగావ్ నుండి డిఆర్జీ బృందాలను ప్రయోగించారు. భద్రతా బలగాలు అందించిన సమాచారం వరకు, సిపిఐ (మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి నంబల కేశవ్ రావు ఏ బస్వరాజు ఏ BR దాదా ఏ గగన్నతో సహా మొత్తం 27 నక్సలైట్ మృతదేహాలను మరియు ఆపరేషన్ సమయంలో పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. సెర్చ్ ఆపరేషన్‌లో భారీ మొత్తంలో ఎకే-47, ఎస్ఎల్ఆర్, ఐఎన్ఎస్ఏఎస్, కార్బైన్ మరియు ఇతర ఆయుధాలు మరియు మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

**పక్కా సమాచారంతోనే..**

మావోయిస్టు ప్రధాన కార్యదర్శి బసవరాజు మరియు డికేఎస్జడ్సి మరియు పిఎల్జీఏ నిర్మాణాలకు చెందిన ఇతర సీనియర్ కేడర్‌ల ఉనికిపై నిఘా వర్గాల సమాచారం ఆధారంగా.. నారాయణపూర్.. దంతేవాడ.. బీజాపూర్.. కొండగావ్ నుండి ఛత్తీస్‌గఢ్ పోలీసుల సంయుక్త డీఆర్జీ బృందాలను 2025 మే 19న నారాయణపూర్, బీజాపూర్ మరియు దంతేవాడ సరిహద్దు ప్రాంతంలోని అభుజ్‌మద్ అడవుల్లో ఈ నిర్ణయాత్మక ఆపరేషన్ కోసం పంపించారు.

**సెర్చ్ ఆపరేషన్ సమయంలో**

ఉదయం మావోయిస్టులు భద్రతా దళాలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ప్రతీకారంగా భద్రతా దళాలు చట్టవిరుద్ధమైన మరియు నిషేధించబడిన సిపిఐ మావోయిస్టు సంస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా మరియు వ్యూహాత్మకంగా పోరాడాయి.కాల్పుల తర్వాత ఆ ప్రాంతంలో సోదాలు నిర్వహించినప్పుడు, ఆపరేషన్ సమయంలో సీపీఐ(మావోయిస్ట్) జనరల్ సెక్రటరీ నంబాల కేశవ్ రావు ఏ బస్వరాజు ఏ బీఆర్ దాదా ఏ గగన్న సహా మొత్తం 27 నక్సలైట్ మృతదేహాలు మరియు పెద్ద సంఖ్యలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి.

**ఇదీ బసవరాజు ప్రొఫైల్**

నంబాల కేశవ రావు ఏ గగన్న ఏ బీఆర్ దాదా వయస్సు సుమారు 70 సంవత్సరాలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా నివాసి. నిషేధిత మరియు చట్టవిరుద్ధమైన సీపీఐ(మావోయిస్ట్) హెూదా: జనరల్ సెక్రటరీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ చీఫ్, పొలిట్ బ్యూరో సభ్యుడు, సెంట్రల్ కమిటీ సభ్యుడు ఈ ఆపరేషన్‌లో అనేక మంది సీనియర్ స్థాయి మావోయిస్టు కార్యకర్తలు మ-రణించారని లేదా తీవ్రంగా గాయపడ్డారని ఎన్‌కౌంటర్ స్థలం యొక్క ప్రాథమిక తనిఖీలో వెల్లడైందని ప్రకటించారు.సమీపంలోని అడవి ప్రాంతంలో గాయపడిన లేదా తప్పించుకున్న మావోయిస్టు కార్యకర్తల కోసం కూంబింగ్ ఆపరేషన్ జరుగుతోందని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. క్లిష్ట భౌగోళిక పరిస్థితులు మరియు బహుళ సవాళ్లు ఉన్నప్పటికీ, భద్రతా దళాలు వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా పూర్తి నిబద్ధత మరియు దృఢ సంకల్పంతో ఈ నిర్ణయాత్మక ప్రచారాన్ని ముందుకు తీసుకువెళుతున్నాయి.

**కాల్పుల్లో డీఆర్జీ సైనికుడు మృతి**

నక్సలైట్ దాడిని ధైర్యంగా ఎదుర్కొంటూ ఒక బృంద సభ్యుడు అమరుడయ్యాడు. అమరవీరుల మృతదేహాలను జిల్లా ప్రధాన కార్యాలయం నారాయణపూర్‌కు తీసుకువస్తున్నారు.

ఎన్‌కౌంటర్ సమయంలో మరికొంతమంది సిబ్బందికి గాయాలు అయ్యాయి. గాయపడిన వారందరికీ తక్షణ వైద్య సహాయం అందించబడ్డాయని పేర్కొంటున్నారు. దశాబ్దాల కాలంగా నక్సల్ ముప్పును నిర్మూలించడానికి భారత ప్రభుత్వం మరియు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రెండింటి నిబద్ధత ప్రకారం, నిషేధిత మరియు చట్టవిరుద్ధమైన మావోయిస్టు సంస్థపై భద్రతా దళాలు నిర్ణయాత్మక కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని చెప్పడం గమనార్హం.అయితే మావోయిస్టు అగ్రనేతతో పాటు..అమరులైన 27 మంది మావోయిస్టుల మృతదేహాలకోసం విప్లవ సానుభూతిపరులు 'రక్త కన్నీటి' మధ్య ఎదురుచూస్తున్నారు.!